www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | బుధవారం, అక్టోబర్ 28,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:245 | పేజీలు: 8 | వెల: రూ.5/-

ధరల భారం నుంచి ఊరట..

తెలంగాణలో పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, ఎల్ నినో ప్రభావంతో కరవు పరిస్థితులు తలెత్తవచ్చన్న ఆందోళనల నేపథ్యంలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం రేషన్ కార్డులపై పంపిణీ చేస్తున్న సన్నబియ్యంతో పాటు కందిపప్పు, గోధుమపిండి, పామాయిల్, చక్కెర, చింతపండు, కారంపొడి వంటి మరిన్ని సరుకులను అందించే ప్రతిపాదనను తీవ్రంగా పరిశీలిస్తోంది. ఈ ప్రతిపాదన సాధ్యసాధ్యాలపై సమగ్రంగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



యాసంగిలో వరి సాగు వద్దు

- ప్రస్తుత పంటను కాపాడాలి..
- తాగునీటికి తొలి ప్రాధాన్యం
- నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

జిల్లాల్లో కరువు పరిస్థితులపై కలెక్టర్ల నివేదిక

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో ప్రస్తుత వా నాకాలం పంటను అన్ని విధాలా కాపాడాలని, రాబోయే యాసంగిలో వరికి బదులుగా త క్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పి ంచాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహ కార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. వ చ్చే ఏడాది జూలై వరకు తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్ర ణాళికలు రూపొందించాలని సూచించారు. మంగళవారం ఖమ్మం కలెక్టరేట్‌లో ఖమ్మం జి ల్లా కలెక్టర్ దివాకర టీఎస్, భద్రాద్రి కొ త్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌లతో కలిసి వివి ధ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వ హించారు. నీటిపారుదల, మిషన్ భగీరథ, వ్య వసాయం, భూగర్భ జలాలు, విద్యుత్, వైద్యా రోగ్య, మార్కెటింగ్ శాఖల పరిస్థితులను స మీక్షించారు.కరువు పరిస్థితులు, మండలాల వారీగా భూగర్భ జలాలు తగ్గుతున్న తీరుపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని మ ంత్రి సూచించారు. ఈ నెలాఖరు, వచ్చే నెలలో నీటి లభ్యత ఎలా ఉండబోతుందనే అంచనా లను ప్రజలకు వివరించాలని, అధికారులు ఎ ప్పటికప్పుడు మీడియా సమావేశాలు నిర్వ హిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదే శించారు. రైతులు ఎంతో కష్టపడి సాగు చేస్తు న్న ప్రస్తుత పంటను కాపాడేందుకు అవస రమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాబోయే యాసంగిలో సాగునీటి లభ్యత పరి మితంగా ఉండే అవకాశాలున్నందున అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు దూరంగా ఉండాలని సూచించారు.





ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి వేగం

మా రెండున్నరేళ్ల కష్టాన్ని గుర్తించండి: సీఎం చంద్రబాబు

- లిటిగేషన్లతో స్థానిక ఎన్నికలు ఆపాలని గొడ్డలి పార్టీ చూస్తోందన్న చంద్రబాబు
- ఎన్నికలు ఆపేందుకు ఏకంగా 62 పిటిషన్లు దాఖలు చేశారని ఆరోపణ 02

అమరావతి, అక్టోబర్27(సామాన్యుడి అస్త్రం)

న్యాయస్థానాల్లో పిటిషన్లు వేసి ప్రభుత్వ కార్యకలాపాలను అడ్డుకోవడమే ప్రధాన రాజకీయంగా పెట్టుకుని, లిటిగేషన్లతో రాష్ట్రాభివృద్ధిని నిరోధించడమే లక్ష్యంగా 'గొడ్డలి పార్టీ' పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకోవడానికి ఆ పార్టీ చేయని ప్రయత్నం లేదని, అభివృద్ధిని సహించలేని తత్వంతో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. వారి సిద్ధాంతం క్రిమినలైజేషన్, లిటిగేషన్, ఫేక్ ప్రాపగాండా అయితే.. తమ కూటమి సిద్ధాంతం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అని ఆయన స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల తమ కష్టాన్ని గుర్తించి, 2024 ఎన్నికల్లో ఇచ్చినట్లే, ఇప్పుడు స్థానిక ఎన్నికల్లో కూడా చారిత్రాత్మక మద్దతుతో కూటమిని ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈటల రాజేందర్ పాదయాత్రకు బ్రేక్..

- జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు డిమాండ్‌తో యాత్రకు పిలుపు
- ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్‌లో ప్రారంభానికి ముందే ఉద్రిక్తత

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

మల్కాజ్‌గిరి ఎంపీ, భారతీయ జనతా పార్టీ నేత ఈటల రాజేందర్ తలపెట్టిన "మహా పాదయాత్ర"కు పోలీసులు అ నుమతి నిరాకరించారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలనే ప్ర ధాన డిమాండ్‌తో ఈరోజు ఉదయం ఈ యాత్ర ప్రారంభం కావాల్సి ఉండ గా, చివరి నిమిషంలో పోలీసులు అను మతి నిరాకరించడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ముందుగా ప్ర కటించిన షెడ్యూల్ ప్రకారం, ఘ ట్‌కేసర్ మండలం ఏదులాబాద్ నుంచి నాలుగు రోజుల పాటు ఈ పాదయా త్ర జరగాల్సి ఉంది.



ఇంద్రకీలాద్రిపై ఘాట్ రోడ్డు తాత్కాలికంగా మూసివేత

- మహామండపం మార్గంలోనే భక్తులకు దర్శన ఏర్పాట్లు
- భక్తులు సహకరించాలని కోరిన ఆలయ అధికారులు



అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

అర్ణబ్ తుపాను హెచ్చరికల నేపథ్య ంలో విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఘాట్ రోడ్డును అ ధికారులు మంగళవారం నుంచి తాత్కాలికంగా మూసివేశారు. భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణం గా కొండపై నుంచి రాళ్లు, మట్టి పె ళ్లలు జారిపడే ప్రమాదం ఉందని గుర్తించిన అధికారులు, ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసు కున్నారు.



పెట్టుబడుల వేటలో సీఎం రేవంత్..

రాహుల్‌తో కలిసి 'ఓట్ బచావో--దేశ్ బచావో'

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆ కర్షించడంతో పాటు, రాబోయే గ్లో బల్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా ని లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి దేశ రాజధాని ఢిల్లీకి వె ళ్లనున్నారు. ఈ నెల 29 (గు రువారం) నుంచి మూడు రోజుల పాటు హస్తినలో పర్యటించనున్న సీఎం.. పారిశ్రామిక దిగ్గజాలు, వి విధ కంపెనీల అధినేతలతో సమావేశమయ్యే అవకాశముంది. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ స మ్మిట్--2026'కు జాతీయ, అం తర్జాతీయ స్థాయి పారిశ్రామిక సం స్థలను ఆహ్వానించడంతో పాటు, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించడంపై ప్రధానంగా దృష్టి సారించనున్నా రు. రాజకీయ, పారిశ్రామిక, పరి పాలనా అంశాలతో రేవంత్‌రెడ్డి ఢి ల్లీ పర్యటన ప్రాధాన్యం సంతరిం చుకుంది.గ్లోబల్ సమ్మిట్ వేదికగా కొత్త పెట్టుబడులను ఆకర్షించడ ంలో భారత్ ఫ్యూచర్ సిటీ కీలకంగా నిలవనుంది.


తెలంగాణ సీనియర్ ఐఏఎస్ కీలక నిర్ణయం

- వీఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న జయేశ్ రంజన్
- దరఖాస్తుపై నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం
- ప్రస్తుతం పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు
- ఉమ్మడి ఏపీలో పలు జిల్లాలకు కలెక్టర్‌గా సేవలు
- తెలంగాణ ఐటీ, పరిశ్రమల రంగాల్లో కీలక పాత్ర 02



ఫ్యాన్సీ నంబర్ ప్లేట్‌పై ఫిర్యాదు

- నెటిజన్ల విమర్శలతో వెనక్కి తగ్గిన హైదరాబాద్ పోలీసులు



హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

హైదరాబాద్‌లో ఓ వాహనానికి ఉన్న ఫ్యాన్సీ నంబర్ ప్లే ట్‌పై వచ్చిన ఫిర్యాదుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పందించిన తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది. సోషల్ మీడియాలో నెటిజన్లు తప్పుబట్టడంతో, పోలీసులు తమ మొదటి స్పందనను తొలగించి, తప్పును సరిదిద్దుకు న్నారు. నిబంధనల ఉల్లంఘనపై చర్యలు తీసుకుంటు న్నామని ప్రకటించారు.

అర్ణబ్ తుపాను ప్రభావం

- పలు రైళ్లు రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే

హైదరాబాద్ (సామాన్యుడి అస్త్రం)

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణబ్' తుపాను ప్రభా వంతో దక్షిణ మధ్య రైల్వే అప్రమత్తమైంది. తుపాను కా రణంగా ప్రయాణికుల భద్రతకు ఎలాంటి ముప్పు వాట ిల్లకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యగా పలు రై ళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది.



ఆర్టీసీ విలీనం కోసం ప్రభుత్వంతో చర్చిస్తాం

- సీసీఎస్ ఎన్నికల్లో సత్తా చూపిస్తాం: రాజిరెడ్డి
- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: బొంతు

హైదరాబాద్, (సామాన్యుడి అస్త్రం)



ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓట మి ఎదురైనా కార్మికుల సంక్షేమం, హ క్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చే స్తామని ఆర్టీసీ తెలంగాణ వర్కర్స్ యూ నియన్ (టీడబ్ల్యూయూ) రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ల రాజిరెడ్డి పేర్కొన్నారు. ప్ర భుత్వంలో ఆర్టీసీ విలీనంతోపాటు కార్మి కులకు ఇచ్చిన హామీలను నెరవే ర్చేందుకు ప్రభుత్వంతో చర్చిస్తామని, స మస్యల పరిష్కారానికి అవసరమైతే పో రాటాలు చేస్తామని, ఆర్టీసీ సీసీఎస్ ఎన్ని కల్లో సత్తా చాటుతామని పేర్కొన్నారు.

ఆర్నబ్ తుపాన్ పై ఏపీ ప్రభుత్వం అప్రమత్తం

- తీరం వైపు దూసుకొస్తున్న ఆర్నబ్ తీవ్ర తుపాన్
- బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం
- తీర జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించిన ప్రభుత్వం

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

బంగాళాఖాతంలో ఏర్పడిన 'ఆ ర్నబ్' తుపాను అతి తీవ్ర తుపాన్ గా మారింది. ఇది రేపు ఉదయం బాపట్ల-విశాఖపట్నం మధ్య యా నాం సమీపంలో తీరం దాటనుం దని భారత వాతావరణ శాఖ హె చ్చరించింది. ఈ నేపథ్యంలో ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వం మొత్తం యం త్రాంగాన్ని అప్రమత్తం చేసి, ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేందుకు భా రీ స్థాయిలో సహాయక చర్యలను ప్రారంభించింది. ముఖ్యమంత్రి చ ంద్రబాబు నాయుడు నిన్న ఉ న్నతాధికారులు, కలెక్టర్లతో సమీక్ష నిర్వహించి, జీరో క్యాజువాలిటీ ల క్ష్యంగా పనిచేయాలని ఆ దేశించారు.



ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

- 8.08 పాయింట్లు తగ్గి 73,598.87 వద్ద ముగిసిన సెన్సెక్స్
- 3.45 పాయింట్లు నష్టపోయి 22,749.75 వద్ద స్థిరపడిన నిఫ్టీ 02
- 1 శాతం పెరిగిన నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ
- నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీకి 2.70 శాతం లాభం



యాసంగిలో వరి సాగు వద్దు

మొదటి పేజి తరువాయి

తాగునీటికి తొలి ప్రాధాన్యం

అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యమిస్తూ వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. కిన్నెరసాని నీటిని యాసంగి పంటలకు విడుదల చేయకుండా, అవసరమైతే మిషన్ భగీరథ తాగునీటి అవసరాలకు వినియోగించాలని ఆదేశించారు. నాగార్జునసాగర్ పరిధిలోని రెగ్యులేటర్లు, షట్టర్లు, పంపిణీ వ్యవస్థలను నియంత్రించి పాలేరు వరకు ప్రధాన కాలువల్లో నీటి నిల్వలను కాపాడాలని సూచించారు. సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలో పంప్‌హౌస్‌లను వినియోగించి సాధ్యమైనంత ఎక్కువ నీటిని నిల్వ చేయాలని తెలిపారు. పాలేరు రిజర్వాయర్‌ను మూడు జిల్లాల తాగునీటి అవసరాలకు ఉపయోగపడేలా నీటి నిల్వలను సమర్థంగా నిర్వహించాలని అన్నారు. దుమ్ముగూడెం టెయిల్‌పాండ్ సమీపంలో ఇసుక బస్తాలతో అడ్డుకట్టను పెంచి సుమారు ఒక టీఎంసీ నీటిని నిల్వ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు వివరించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో లీకేజీలను అరికట్టి నీటి వృథాను తగ్గించాలని, సరఫరా సమయాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నియంత్రించాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో పాత తాగునీటి పథకాలను పునరుద్ధరించి, అవసరమైన చోట బోర్లు, ఓవర్‌హెడ్ రిజర్వాయర్లను తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.

నీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు

గ్రామాల్లో ఇంకుడు గుంతలు, బోరు రీచార్జి గుంతలు, వ్యవసాయ కుంటల నిర్మాణాన్ని విస్తృతంగా చేపట్టాలని మంత్రి సూచించారు. వీబీ-జీ రామ్‌జీ పథకం కింద అందుబాటులో ఉన్న నిధులను సమర్థంగా వినియోగిస్తూ నీటి సంరక్షణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని ఆదేశించారు. తాగునీటిని వాహనాల శుభ్రత, తోటల పెంపకం వంటి అవసరాలకు వినియోగించకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో పశుగ్రాసం కొరత తలెత్తకుండా పచ్చిగడ్డి పెంపకాన్ని ప్రోత్సహించాలని, అవసరమైన చోట పశువులకు నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని సూచించారు. పశుగ్రాసం పెంపకం, సరఫరాలో మహిళా సంఘాల భాగస్వామ్యాన్ని పరిశీలించాలని అధికారులకు తెలిపారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

పత్తి, ధాన్యం కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షించాలని, రైతులకు పంటల ధరల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. బ్లాక్ మార్కెటింగ్, సిండికేట్లను అరికట్టేందుకు మార్కెటింగ్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ విద్యుత్ సరఫరా సమయాలను రైతులకు ముందుగానే తెలియజేయాలని, విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాలు, గురుకులాల్లో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆసుపత్రుల్లో పరిశుభ్రత పాటిస్తూ అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పిలుపునిచ్చారు.

జిల్లాల్లో కరువు పరిస్థితులపై కలెక్టర్ల నివేదిక

ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదైందని, పది మండలాల్లో తీవ్ర కరువు, ఏడు మండలాల్లో సాధారణ కరువు పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. భూగర్భ జలమట్టాలు సుమారు రెండు మీటర్లు తగ్గినట్లు వివరించారు. కామేపల్లి, మధిర, ఏన్కూరు, సత్తుపల్లి, ఎర్రుపాలెం మండలాల్లో జలమట్టాలు గణనీయంగా పడిపోయాయని పేర్కొన్నారు. యాసంగికి సాగునీటి లభ్యత లేదని, ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జలమట్టాలు సుమారు 3.5 మీటర్లు తగ్గినట్లు తెలిపారు. వానాకాలం సాగులో సుమారు 40 వేల ఎకరాల్లో వరికి బదులుగా ఇతర పంటలను సాగు చేసేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. రాబోయే ఆరు నెలలపాటు తాగునీటి సరఫరాకు అవసరమైన నీరు అందుబాటులో ఉందని పేర్కొన్నారుఈ సమావేశంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి జిల్లాల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ సీనియర్ ఐపీఎస్ కీలక నిర్ణయం..

మొదటి పేజి తరువాయి


తెలంగాణ సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆయన నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ దరఖాస్తుపై కేంద్ర సిబ్బంది శిక్షణ వ్యవహారాల శాఖ (డీఓపీటీ), రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం పరిశీలించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.ప్రస్తుతం జయేశ్ రంజన్ తెలంగాణ ప్రభుత్వంలో మెట్రోపాలిటన్ ప్రాంత, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. యూత్ అడ్వాన్స్‌మెంట్, పర్యాటక, సాంస్కృతిక, క్రీడల శాఖలకు సంబంధించిన అదనపు బాధ్యతలు కూడా చూస్తున్నారు.1992 బ్యాచ్‌కు చెందిన జయేశ్ రంజన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలు కీలక పదవుల్లో పనిచేశారు. వైఎస్సార్ కడప, గుంటూరు, మెదక్ జిల్లాల కలెక్టర్‌గా సేవలందించారు. హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్‌గా, ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య రంగాల అభివృద్ధిలో కీలక బాధ్యతలు నిర్వహించారు. హైదరాబాద్‌లో టీ-హబ్ ఏర్పాటు, ఐటీ రంగానికి సంబంధించిన విధానాల రూపకల్పనలో ముఖ్య పాత్ర పోషించారు. పరిశ్రమలకు పెట్టుబడులను ఆకర్షించే కార్యక్రమాల్లోనూ పనిచేశారు.ఈ ఏడాది ప్రభుత్వంలోని కీలక బాధ్యతలు చేపట్టిన ఆయన.. పదవీకాలం ముగియడానికి ముందే వీఆర్ఎస్ కోరడం ప్రాధాన్యం సంతరించుకుంది. సాధారణంగా 2027 సెప్టెంబర్ 30న పదవీ విరమణ చేయాల్సి ఉండగా, ఏడాది ముందుగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఈటల రాజేందర్ పాదయాత్రకు బ్రేక్..

మొదటి పేజి తరువాయి

ఎంపీగా తన నియోజకవర్గంలో పర్యటించే హక్కు ఉందన్న ఈటల
గతంలో ఇదే అంశాన్ని సీఎం రేవంత్ ప్రస్తావించారని గుర్తు చేసిన బీజేపీ ఎంపీ

సుమారు 5,000 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి యాత్రను ప్రారంభించేందుకు సిద్ధమవుతుండగా, పోలీసులు ఆయనను అడ్డుకున్నారు.పోలీసుల చర్యపై ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పర్యటించి, ప్రజల సమస్యలను తెలుసుకునే హక్కు తనకుందని ఆయన స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసి అనుమతి కోరినట్లు వెల్లడించారు. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఇదే జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై పార్లమెంటులో మాట్లాడారని ఈటల గుర్తుచేశారు. నాడు రేవంత్ రెడ్డి లేవనెత్తిన అంశంపైనే ఇప్పుడు తాను పాదయాత్ర చేస్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.పోలీసుల అనుమతి నిరాకరణ నేపథ్యంలో



పాదయాత్ర ముందుకు సాగుతుందా? లేదా? అనే దానిపై అనిశ్చితి నెలకొంది. ఈ క్రమంలో ఏదులాబాద్‌లో ప్రస్తుతం ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది.

పెట్టుబడుల వేటలో సీఎం రేవంత్..

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే వివిధ రంగాలకు చెందిన సంస్థలను సమ్మిట్‌కు ఆహ్వానించే కార్యక్రమం కొనసాగుతుండగా, సీఎం పర్యటనతో ఈ ప్రయత్నాలకు మరింత ఊతం లభిస్తుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న 'ఓట్ బచావో--దేశ్ బచావో' భారీ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సహా పార్టీ ముఖ్య నేతలు హాజరుకానున్నారు. ర్యాలీలో రాహుల్‌గాంధీతో కలిసి సీఎం పాల్గొననున్నట్లు సమాచారం.ఈ కార్యక్రమానికి తెలంగాణ నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లేలా పార్టీ నాయకత్వం ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తల భాగస్వామ్యంతో ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది.

ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి వేగం

మొదటి పేజి తరువాయి

అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారుస్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ వ్యవహరిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాజకీయ పార్టీకి ఉండాల్సిన లక్షణాలు ఆ పార్టీకి లేవు. రాష్ట్రానికి మంచి జరగడం, అభివృద్ధి జరగడం వారికి ఇష్టం లేదు. అందుకే, ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానిక సంస్థల ఎన్నికలు జరగనీయకుండా చూడాలన్నదే వారి ఆలోచన. ఈ ఎన్నికలను ఆపడానికి ఏకంగా 62 పిటిషన్లు వేశారు. సర్వేపైనా, డీలిమిటేషన్ పైనా, బీసీ రిజర్వేషన్లపైనా కోర్టులకెక్కారు. ఇప్పుడు ఎన్నికలు జరగకపోతే కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులు ఆగిపోతాయి. స్థానిక సంస్థలు అభివృద్ధి చెందడం ఆ పార్టీకి ఇష్టం లేదు. బెంగళూరు నుంచి వచ్చి హిట్ అండ్ రన్ తరహాలో దాడులు చేస్తున్నారు. తీవ్రవాదుల్లా వ్యవహరిస్తున్నారు. గొడ్డలి పార్టీ నేతలు ఈ హింసా విధానాన్ని విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో కలవాలి" అని చంద్రబాబు హితవు పలికారు. తమ ప్రభుత్వ సహనాన్ని, సంయమనాన్ని కూడా ఆ పార్టీ దుర్వినియోగం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఆస్తుల కోసం సొంత చెల్లెల్ని, తల్లిని మోసం చేస్తున్నారు. అతని ఆలోచన ప్యాలెస్ కోసం, మా తపన పేద ప్రజల కోసం. గొడ్డలి పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వాటిని సమర్థంగా దాటుకుని ముందుకెళతాం" అని వివరించారు.

ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి వేగం

గత ప్రభుత్వ పాలన విధ్వంసంతోనే సాగిందని, ప్రజాకంటక పాలనను అంతమొందించడానికే ప్రజలు కూటమికి చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని చంద్రబాబు గుర్తుచేశారు. "విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను ప్రజలు మాకు అప్పగించారు. ఎల్ నినో కరవు పరిస్థితులు, అర్ణబ్ తుపాను వంటి ప్రకృతి విపత్తులు ఎదురైనా ఎక్కడా అభివృద్ధి ఆగకుండా చర్యలు తీసుకున్నాం. బటన్ నొక్కుతున్నాం కానీ గుంతలు పూడ్చలేమని గత పాలకులు చేతులెత్తేస్తే, మేం సంక్షేమం అందిస్తూనే అభివృద్ధి చేసి చూపిస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టుల నుంచి డేటా సెంటర్ల వరకు ప్రతిచోటా అభివృద్ధి కనిపిస్తోంది" అని అన్నారు.విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా మూడు ఎకనామిక్ రీజియన్లను అభివృద్ధి చేస్తున్నామని, గ్రీన్ ఎనర్జీ కారిడార్ కింద రూ.27 వేల కోట్ల ప్రాజెక్టు రాష్ట్రానికి వచ్చిందని తెలిపారు. గత పాలకులు గోదావరిలో ముంచేసిన పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చారు. రెండున్నరేళ్లలో ప్రతి రంగంలో మార్పు తీసుకొచ్చి, ప్రతి కుటుంబానికీ న్యాయం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని కొనసాగించడానికి స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి 'ట్రిపుల్ ఇంజన్' ప్రభుత్వానికి శక్తినివ్వాలని ప్రజలను కోరారు.

సీట్ల సర్దుబాటుపై అపూర్వ కసరత్తు

స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు కోసం తాను, పవన్ కల్యాణ్ గతంలో ఎన్నడూ చేయనంత కసరత్తు చేశామని చంద్రబాబు తెలిపారు. "ఎంపీటీసీ స్థాయి వరకు సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాం. జనాభా దామాషా ప్రకారం సోషల్ ఇంజనీరింగ్ ఆధారంగానే సీట్లు కేటాయించాం. కూటమి ధర్మాన్ని పాటిస్తూ బీ-ఫాం ఇచ్చిన అభ్యర్థుల గెలుపునకే నేతలు, కార్యకర్తలు కృషి చేయాలి.

ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు..



మొదటి పేజి తరువాయి

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. సెన్సెక్స్, నిఫ్టీ దాదాపు ఫ్లాట్‌గా ముగియగా.. విస్తృత మార్కెట్లలో మాత్రం కొనుగోళ్ల జోరు కనిపించింది. ముఖ్యంగా ఫార్మా, రియల్టీ, మీడియా షేర్లలో పెట్టుబడిదారులు ఆసక్తి చూపించారు. మరోవైపు ప్రైవేట్ బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది.మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 8.08 పాయింట్లు (0.01 శాతం) నష్టపోయి 73,598.87 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 3.45 పాయింట్లు (0.02 శాతం) తగ్గి 22,749.75 వద్ద ముగిసింది. ప్రధాన సూచీల్లో పెద్దగా కదలిక లేకపోయినా.. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు మాత్రం మంచి పనితీరు కనబరిచాయి.నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 1 శాతం పెరిగింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ ఏకంగా 2.70 శాతం లాభపడింది. రంగాలవారీగా చూస్తే మీడియా, రియల్టీ, ఫార్మా సూచీలు 2 నుంచి 3 శాతం వరకు ఎగిశాయి. ప్రైవేట్ బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగాలు మాత్రం నష్టాలను చవిచూశాయి.సెన్సెక్స్ షేర్లలో భారతీ ఎయిర్‌టెల్, ట్రెంట్, మారుతి సుజుకి, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎటర్నల్ లాభాలతో ముగిశాయి. ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నష్టపోయాయినిఫ్టీకి 22,600 వద్ద తక్షణ మద్దతు ఉండగా.. 22,800 కీలక నిరోధంగా మారిందని నిపుణులు తెలిపారు. ఈ స్థాయిని నిలకడగా దాటితే 23,000 వరకు వెళ్లే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. స్వల్పకాలంలో మార్కెట్ కదలికలు పక్కదారి నుంచి స్వల్ప సానుకూల ధోరణి వైపు ఉండొచ్చని పేర్కొన్నారు.ముందుకు మార్కెట్ దిశను కంపెనీల ఆర్థిక ఫలితాలు, ముడిచమురు ధరలు, పశ్చిమాసియాలో పరిణామాలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై ఇచ్చే సంకేతాలు ప్రభావితం చేయనున్నాయి.

అర్ణబ్ తుపాను ప్రభావం



మొదటి పేజి తరువాయి

అర్ణబ్ తుపాను కారణంగా రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం
ప్రయాణికుల భద్రత దృష్ట్యా పలు రైళ్లను రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే
అక్టోబర్ 27, 28 తేదీల్లో కొన్ని రైళ్లు పూర్తిగా, మరికొన్ని పాక్షికంగా రద్దు
సికింద్రాబాద్, హైదరాబాద్ నుంచి వెళ్లే పలు కీలక సర్వీసులు నిలిపివేత
ప్రయాణానికి ముందు రైలు స్టేటస్ చూసుకోవాలని ప్రయాణికులకు సూచన

తుపాను తీరం వైపు సమీపిస్తున్న కొద్దీ బలమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రైల్వే ట్రాక్‌లపై నీరు నిలిచిపోవడం, సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక సమస్యలు తలెత్తడం వంటి ప్రమాదాలను నివారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే అధికారులు వివరించారు. ముఖ్యంగా సికింద్రాబాద్, హైదరాబాద్, లింగంపల్లి వంటి ప్రధాన స్టేషన్ల నుంచి కోస్తాంధ్ర, ఒడిశా, పశ్చిమ బెంగాల్ వైపు వెళ్లే సర్వీసులపై ఈ ప్రభావం పడింది. ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు తప్పనిసరిగా రైలు నడిచేది లేనిది నిర్ధారించుకోవాలని, రైల్వే అధికారిక వెబ్‌సైట్ లేదా చీజూ యాప్ ద్వారా తమ రైలు స్టేటస్‌ను తెలుసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి చేసింది.

గ్రావిటీతో నీళ్లిస్తే రాజీనామా చేస్తా

మొదటి పేజి తరువాయి

కృష్ణా, గోదావరిలో నీరు అందుబాటులో ఉన్నా ఎత్తిపోతలు చేపట్టకుండా ప్రభుత్వం రైతులను నష్టపరుస్తోందని విమర్శించారు. 33 శాతం వర్షపాతం లోటు ఉన్న ఏపీలో లేని క్రాప్ holiడే, కేవలం 17 శాతం లోటు ఉన్న తెలంగాణలో ఎందుకు ప్రకటించారని ప్రశ్నించారు.ప్రభుత్వం తక్షణమే మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేపట్టి, కన్నెపల్లి పంపుహౌస్ నుంచి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి రూ.25 వేల కోట్లు ఖర్చు చేస్తామంటున్నారని, అసలు ఆ ప్రతిపాదనకు సంబంధించిన డీపీఆర్‌ను ఎందుకు బహిర్గతం చేయడం లేదని నిలదీశారు. తుమ్మిడిహెట్టి వద్ద తగినంత నీటి లభ్యత లేదని కేంద్ర జల సంఘం స్పష్టం చేసిన తర్వాతే, తమ ప్రభుత్వం మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టిందని ఆయన గుర్తుచేశారు.


ఇంద్రకీలాద్రిపై ఘాట్ రోడ్డు తాత్కాలికంగా మూసివేత

మొదటి పేజి తరువాయి

ఈ మార్గంలో వాహనాలు, భక్తుల రాకపోకలను పూర్తిగా నిలిపివేసినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అయితే, అమ్మ వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం మహామండపం మార్గం ద్వారా మాత్రమే భక్తులను దర్శనానికి అనుమతిస్తున్నారు. భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు ఈ మార్గంలో ప్రత్యేక క్యూలైన్లు, సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా భద్రతా సిబ్బందిని మోహరించారు.కొండపై రక్షణ చర్యలను ఇప్పటికే పటిష్టం చేసినట్లు అధికారులు వివరించారు. భక్తులు ఈ మార్పులను గమనించి, ఆలయ సిబ్బందికి సహకరిస్తూ సురక్షితంగా అమ్మవారిని దర్శించుకోవాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) విజ్ఞప్తి చేశారు. పరిస్థితులు చక్కబడి, తదుపరి ప్రకటన వెలువడే వరకు ఘాట్ రోడ్డు మూసివేత కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

దుర్గం చెరువులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతదేహం లభ్యం!

- స్నేహితుడితో కేబుల్ బ్రిడ్జి వద్దకు వెళ్లి అదృశ్యం.. విషాదాంతం
- కాగ్నిజెంట్‌లో పనిచేస్తున్న ఎడుబిల్లి రాజేష్ (25) మృతి
- సోమవారం ఉదయం కేబుల్ బ్రిడ్జి వద్ద అదృశ్యమైన యువకుడు
- డీఆర్ఎఫ్ బృందాల గాలింపులో మృతదేహం లభ్యం.. ఉస్మానియాకు తరలింపు



సామాన్యుడి అస్త్రం / మాదాపూర్, క్రైమ్ :

స్నేహితుడితో కలిసి దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి వద్దకు వెళ్లి అదృశ్యమైన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కథ విషాదాంతమైంది. సోమవారం ఉదయం నుంచి కనిపించకుండా పోయిన ఎడుబిల్లి రాజేష్ (25) మృతదేహాన్ని మంగళవారం డీఆర్ఎఫ్ బృందాలు దుర్గం చెరువులో గుర్తించి వెలికితీశాయి. మాదాపూర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని నాచారంలో నివసిస్తున్న ఎడుబిల్లి రాజేష్ కాగ్నిజెంట్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అక్టోబర్ 26న తెల్లవారుజామున 2 నుంచి 2.30 గంటల మధ్య మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని తన స్నేహితుడి గదికి వెళ్లాడు. అక్కడ స్నేహితులతో కలిసి మద్యం సేవించినట్లు పోలీసులకు అందిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం ఉదయం 6.30 నుంచి 7 గంటల మధ్య ఓ స్నేహితుడితో కలిసి దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి వద్దకు వెళ్లాడు. ఆ తర్వాత రాజేష్ కనిపించకుండా పోయాడు.

చెత్త సమస్యకు చెక్ పెట్టండి: ఈటల



హైదరాబాద్, అక్టోబర్27(సామాన్యుడి అస్త్రం)

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు(సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి(కి విజ్ఞప్తి చేశారు. ఆధునిక వ్యర్థాల నిర్వహణ సాంకేతికతను వినియోగించి సుమారు రూ.2,000 నుంచి రూ.3,000 కోట్లతో ఈ సమస్యను పరిష్కరించేలా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించాలని కోరారు. ఎదులాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యపై స్థానికులు, జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) గత 12 ఏళ్లుగా పోరాడుతున్నారని ఈటల రాజేందర్ తెలిపారు. డంపింగ్ యార్డు నిర్వహణలో నిబంధనలు పాటించాలంటూ గతంలో న్యాయస్థానాల్లోనూ ఈ అంశం ప్రస్తావనకు వచ్చిందని గుర్తుచేశారు.గతంలో ఎంపీగా పనిచేసిన రేవంత్ రెడ్డి కూడా ఈ సమస్యపై ఎన్జీటీ, సుప్రీంకోర్టులో కేసులు వేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నందున సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశించానని, అయితే రెండేళ్లు గడిచినా ఆశించిన స్పందన కనిపించడం లేదని విమర్శించారు.జవహర్‌నగర్, బాలాజీనగర్ ప్రాంతాల ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఈటల సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తే సమస్యను పరిష్కరించడం సాధ్యమని అభిప్రాయపడ్డారు.డంపింగ్ యార్డులో పేరుకుపోయిన వ్యర్థాలను ఆధునిక సాంకేతికతతో శుద్ధి చేసి, పునర్వినియోగానికి అనుకూలంగా మార్చవచ్చని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్ల నిర్మాణంలో వినియోగించడం, తడి చెత్తతో సేంద్రియ ఎరువులు తయారు చేయడం, పొడి వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయడం వంటి పద్ధతులను అమలు చేయాలని సూచించారు.డంపింగ్ యార్డు ప్రభావంతో పరిసర ప్రాంతాల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులపై ఆధారపడి జీవించే మత్స్యకారులు ఉపాధి కోల్పోతున్నారని, పశుసంపద, వ్యవసాయం కూడా దెబ్బతింటున్నాయని ఆరోపించారు.ఎదులాబాద్ పరిసరాల్లో క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యలు, చర్మవ్యాధులు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆరోగ్య సమస్యలకు డంపింగ్ యార్డు కాలుష్యమే కారణమనే అంశంపై సంబంధిత శాఖలు శాస్త్రీయంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బీజేపీ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఈటల రాజేందర్ తెలిపారు. చివరి రోజు బాలాజీనగర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. సమస్య పరిష్కారమయ్యే వరకు బాధిత ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పాదయాత్రలో స్థానికులు, బాధిత కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను తెలియజేయాలని కోరారు.

బీసీ సంక్షేమ శాఖ పథకాల అమలులో

పారదర్శకత, వేగం పెంచాలి

హైదరాబాద్, అక్టోబర్27(సామాన్యుడి అస్త్రం)

సచివాలయంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంక్షేమ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాలు, గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ఆత్మగౌరవ భవనాలు, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ, బీసీ వర్గాలకు స్వయం ఉపాధి అవకాశాల కల్పన తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. మహాత్మా జ్యోతిబా ఫూలే విదేశీ విద్యా నిధి పథకం అమలుపై మంత్రి సమీక్షించారు. ఈ పథకం ద్వారా అర్హులైన మెరిట్ విద్యార్థులకు పూర్తి పారదర్శకతతో పెండింగ్ లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు 38 ఆత్మగౌరవ భవనాలకు సంబంధించిన జీవోల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.బీసీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటింటా కుట్టు మిషన్ల పథకం అమలుపై మంత్రి సమీక్షించారు. ఈ పథకానికి మహిళల నుంచి మంచి స్పందన లభించిందని, సుమారు 4.80 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. నియోజకవర్గానికి వెయ్యి మంది చొప్పున మొత్తం 1.90 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూర్చేలా ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 9న లబ్ధిదారులకు కుట్టు మిషన్లు అందించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, టెండర్ ప్రక్రియతో పాటు ఇతర అవసరమైన పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద వచ్చిన దరఖాస్తుల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందే వారిలో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించే అంశంపై ప్రభుత్వంతో చర్చిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 327 మహాత్మా జ్యోతిబా ఫూలే గురుకుల పాఠశాలల్లో ఆర్సీవోలు పర్యటించి మౌలిక సదుపాయాలు, సిబ్బంది, విద్యార్థుల సంఖ్య, ఖాళీలు, సొంత భవనాల స్థితిగతులు తదితర అంశాలపై నివేదికలు అందించినట్లు మంత్రి తెలిపారు. ఈ నివేదికల ఆధారంగా పాఠశాలల్లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్రంలోని 327 గురుకుల పాఠశాలల్లో కేవలం 26 పాఠశాలలకు మాత్రమే సొంత భవనాలు ఉండగా, మిగిలిన 301 పాఠశాలలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. 37 గురుకులాలకు సొంత స్థలాలు ఉన్నందున వాటిలో భవనాల నిర్మాణానికి అనుమతులు, నిధులు మంజూరు చేసే అంశంపై ప్రభుత్వంతో చర్చిస్తామని తెలిపారు. గురుకులాలకు కూడా సొంత భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అధికారులు గురుకుల పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించాలని, జిల్లా కలెక్టర్లు నెలకు ఒక గురుకుల పాఠశాలను సందర్శించి నివేదిక అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గురుకులాలకు అవసరమైన స్థలాల సేకరణను త్వరగా పూర్తి చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించారు.నవంబర్ మొదటి వారంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్, జిల్లా కలెక్టర్లు, ఆర్సీవోలు, ప్రిన్సిపాళ్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గురుకులాల సమస్యల పరిష్కారంపై సమీక్షించనున్నట్లు తెలిపారు. గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు, బీసీ సంక్షేమ శాఖ హాస్టల్ వార్డెన్లకు లేఖలు రాసి విద్యార్థులకు ఎల్ నినో ప్రభావం, నీటి పొదుపు, విద్యుత్ వినియోగంలో మితవ్యయం తదితర అంశాలపై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా వారు తమ తల్లిదండ్రులకు కూడా ఈ అంశాలను వివరించే అవకాశం ఉంటుందని తెలిపారు.



ఎల్‌నినో, కరువు పరిస్థితులపై అఖిలపక్ష భేటీ



భట్టి విక్రమార్క అధ్యక్షతన సమావేశం.. కరువు నివారణ చర్యలపై చర్చ

హైదరాబాద్, అక్టోబర్27(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం లోటు, కరువు పరిస్థితులపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మధ్యాహ్నం 2.30 గంటలకు హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆరో అంతస్తులోని గది నంబర్ 33లో ఈ సమావేశం జరగనుంది.?రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు, వర్షపాతం లోటు నేపథ్యంలో ప్రజలు, రైతులపై పడే ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించనున్నారు. తాగునీటి సరఫరా, నీటి వనరుల పరిరక్షణ, సాగునీటికి విద్యుత్ సరఫరా, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక వంటి కీలక అంశాలపై రాజకీయ పార్టీల నేతల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించనున్నారు.?కరువు నివారణకు అనుసరించాల్సిన వ్యూహాలు, అవసరమైన ముందస్తు చర్యలపై అఖిలపక్ష నేతల అభిప్రాయాలను ప్రభుత్వం తెలుసుకోనుంది. రాష్ట్రంలో కరువు పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ప్రభుత్వం కోరనుంది.

బడులు పెట్టి చేతులు దులుపుకొంటే సరిపోదు..
రేవంత్ సర్కార్‌పై ఆకునూరి మురళి తీవ్ర విమర్శలు

విద్యా వ్యవస్థలో లోపాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ ఐఏఎస్
పిల్లల భద్రతపై ప్రభుత్వానికి నిబద్ధత ఉండాలంటూ వ్యాఖ్యలు
తెలంగాణ ఫౌండేషన్ స్కూళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్
విద్యా బడ్జెట్ పెంచాలని, స్కూల్ బస్సులు ఏర్పాటు చేయాలని సూచన
ఐదేళ్ల విద్యా ప్రణాళిక అమలు చేయాలని విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్27(సామాన్యుడి అస్త్రం)

ఖమ్మం జిల్లాలో ఐదేళ్ల చిన్నారి ధనశ్రీ మృతి ఘటనపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో పిల్లలకు సరైన వసతులు, భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. పిల్లల విద్య, భద్రత విషయంలో ప్రభుత్వానికి అవసరమైన నిబద్ధత కనిపించడం లేదని వ్యాఖ్యానించారు.ఖమ్మం జిల్లా కేవీపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో విషకీటకం కుట్టడంతో ఐదేళ్ల ధనశ్రీ మృతి చెందిన ఘటనపై మురళి 'ఎక్స్' వేదికగా స్పందించారు. "సారీ తల్లీ ధనశ్రీ.. నిన్ను ఈ ప్రపంచానికి దూరం చేసుకున్నాం. అన్ని బడుల్లో మంచి వసతులతో కూడిన ప్రీప్రైమరీ తరగతులు, గదులు ఉండి ఉంటే నువ్వు ఈ రోజు బతికి ఉండేదానివి" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.పిల్లల విద్య, భద్రత ప్రభుత్వానికి ప్రాధాన్య అంశాలు కావాలని ఆకునూరి మురళి సూచించారు. కనీస సౌకర్యాలు లేని ప్రీప్రైమరీ పాఠశాలలను ప్రారంభించి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. రాష్ట్రంలోని 60 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా కమిషన్ సిఫార్సుల ప్రకారం నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులతో తెలంగాణ ఫౌండేషన్ స్కూళ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెంచాలని, విద్యార్థుల సౌకర్యార్థం స్కూల్ బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తక్షణమే ఐదేళ్ల ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కోరారు.మరోవైపు, అంగన్‌వాడీ టీచర్ స్థానికంగా ఉండకపోవడం, నిర్లక్ష్యం కారణంగానే చిన్నారి మృతి చెందిందని స్థానికులు ఆరోపించారు. టీచర్‌పై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తల్లిదండ్రులతో కలిసి టేకులపల్లి రహదారిపై ఆందోళన చేపట్టారు. ఈ నిరసనకు రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాల నాయకులు మద్దతు తెలిపారు



స్థానికాల్లోనూ అదే స్ఫూర్తి..

కూటమిని గెలిపించండి

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిని గెలిపించాలని ప్రజలను కోరిన చంద్రబాబు, పవన్

టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య సీట్ల సర్దుబాటు ప్రక్రియ పూర్తయిందని వెల్లడి

సీట్లు దక్కని వారికి న్యాయం చేసే బాధ్యత తీసుకుంటామంటూ పవన్ కల్యాణ్ హామీ

కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని నేతల వెల్లడి

ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రం ముందుకు సాగుతోందన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



అమరావతి, అక్టోబర్27(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సార్వత్రిక ఎన్నికల స్ఫూర్తిని ప్రదర్శించి, కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నేతలు మీడియా సమావేశం నిర్వహించి, స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మాట్లాడారు. గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, అందుకు ప్రజల సంపూర్ణ మద్దతు అవసరమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ఐక్యంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే స్థానిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు ప్రక్రియ కొంత క్లిష్టంగా ఉంటుందని, అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన సుదీర్ఘ అనుభవంతో ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారని ప్రశంసించారు. రాష్ట్ర శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని అన్ని పార్టీలు సర్దుకుపోయాయని, క్షేత్రస్థాయిలోనూ కార్యకర్తలు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. సీట్లు దక్కని వారికి భవిష్యత్తులో తప్పకుండా న్యాయం చేసే బాధ్యతను కూటమి తీసుకుంటుందని పవన్ భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో, పారిశ్రామికవేత్తల్లో ఉన్న నమ్మకం వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని పవన్ అన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే రావడం చంద్రబాబు సమర్థ నాయకత్వానికి నిదర్శనమని కొనియాడారు. రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. 'పల్లె పండుగ 1.0, 2.0', 'అడవితల్లి బాట' వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.30 వేల కోట్లతో 3.20 కోట్ల మందికి సురక్షిత తాగునీరు అందించే బృహత్తర కార్యక్రమం చేపట్టామన్నారు. గత ప్రభుత్వ హయాంలో వేధింపులకు గురైన ఉద్యోగులకు రూ.30 వేల కోట్ల బకాయిలు చెల్లించామని, గంజాయిపై ఉక్కుపాదం మోపామని స్పష్టం చేశారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన కొనసాగుతున్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామని, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలా అండగా నిలుస్తోందని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో చూపిన ఆదరణనే స్థానిక ఎన్నికల్లోనూ చూపించి, కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

అతి తీవ్ర తుపానుగా మారిన 'అర్నబ్'..



బంగాళాఖాతంలో 'అర్నబ్' తుపాను అతి తీవ్రంగా మార్పు

రేపు మధ్యాహ్నం బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం

తీరం దాటే సమయంలో గంటకు 140 కి.మీ. వేగంతో పెనుగాలులు

ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఇప్పటికే మొదలైన భారీ వర్షాలు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక

అమరావతి, అక్టోబర్27(సామాన్యుడి అస్త్రం)

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్నబ్' తీవ్ర తుపాను మరింత బలపడి అతి తీవ్ర తుపానుగా మారింది. ఇది వేగంగా ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తుండటంతో, ఈరోజు నుంచే రాష్ట్రంపై దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో పలుచోట్ల ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు మొదలయ్యాయి.భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఈరోజు ఉదయం విడుదల చేసిన బులెటిన్ ప్రకారం.. 'అర్నబ్' అతి తీవ్ర తుపాను పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. ఇది గత ఆరు గంటల్లో గంటకు 22 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ దిశగా కదిలింది. ప్రస్తుతం విశాఖపట్నానికి ఆగ్నేయంగా 260 కి.మీ., కాకినాడకు తూర్పు-ఆగ్నేయంగా 300 కి.మీ. దూరంలో ఉంది. విశాఖపట్నంలోని డాప్లర్ రాడార్ ద్వారా దీని కదలికలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.ఈ తుపాను రేపు మధ్యాహ్నానికి బాపట్ల, విశాఖపట్నం మధ్య, యానాంకు సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. తీరం దాటే సమయంలో గరిష్ఠంగా గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, కొన్నిసార్లు గాలి వేగం 140 కిలోమీటర్లకు చేరవచ్చని హెచ్చరించింది.మరోవైపు, రాష్ట్రంలో తుపాను ప్రభావం ప్రారంభమైందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) తెలిపింది. శ్రీకాకుళం జిల్లాలో ఈదురు గాలులతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రేపటి వరకు తీర ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు, బలమైన గాలులు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది."తీరానికి దగ్గరయ్యే కొద్దీ తుపాను తీవ్రత పెరుగుతుంది. ప్రజలు ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలి" అని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. తుపాను సంబంధిత సమస్యలపై తక్షణ స్పందన కోసం మానవమిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 కు సంప్రదించాలని కోరారు.తుపాను ప్రభావంతో ఉత్తరాంధ్ర తీరంలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. పలుచోట్ల అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. కాకినాడ జిల్లా ఉప్పాడ బీచ్‌లో సముద్రపు కోత తీవ్రరూపం దాల్చింది. ఇటీవల ఏర్పాటు చేసిన బండరాళ్లు సైతం అలల ధాటికి రోడ్డుపైకి కొట్టుకువచ్చి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించాయి. ముందుజాగ్రత్త చర్యగా అధికారులు ఇప్పటికే అన్ని బీచ్‌లను మూసివేశారు.

ఏపీలో ముందే పెన్షన్ల పంపిణీ.. ఎన్నికల ఎఫెక్ట్‌తో మారిన తేదీ

ఏపీలో మారిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ తేదీ

నవంబర్ 1కి బదులుగా అక్టోబర్ 30నే లబ్ధిదారులకు డబ్బులు

స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా షెడ్యూల్‌లో మార్పు

అక్టోబర్ 29 నాటికి నగదు సిద్ధం చేయాలని అధికారుల ఆదేశం



అమరావతి, అక్టోబర్27(సామాన్యుడి అస్త్రం)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ లబ్ధిదారులకు కీలక సమాచారం అందించింది. ప్రతి నెలా 1వ తేదీన అందించే పెన్షన్లను, ఈసారి రెండు రోజుల ముందుగానే పంపిణీ చేయాలని నిర్ణయించింది. దీని ప్రకారం, నవంబర్ 1వ తేదీకి బదులుగా అక్టోబర్ 30 నుంచే లబ్ధిదారులకు నగదు అందజేయనున్నారు. రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నవంబర్ 1న రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్, నవంబర్ 3న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. సిబ్బంది అంతా ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉండటం, పోలింగ్ రోజున లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పెన్షన్ల పంపిణీని ముందుగానే పూర్తి చేయాలని భావించింది.ఈ మేరకు అక్టోబర్ 29వ తేదీ నాటికే పెన్షన్లకు అవసరమైన నగదును సిద్ధంగా ఉంచుకోవాలని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి, బ్యాంకు మేనేజర్లకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అక్టోబర్ 30న ప్రారంభమయ్యే ఈ పంపిణీ ప్రక్రియ, నవంబర్ 5వ తేదీ వరకు కొనసాగనుంది. ఎన్నికల కారణంగా ఈ నెలలో మాత్రమే ఈ మార్పు చేశామని, వచ్చే నెల నుంచి యథావిధిగా ఒకటో తేదీనే పెన్షన్లు పంపిణీ చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

స్థానిక ఎన్నికలపై పవన్ కీలక వ్యాఖ్యలు.. రెబల్స్‌కు స్పష్టమైన హెచ్చరిక జారీ



పార్టీ బీఫామ్ ఇచ్చినవారే అధికారిక అభ్యర్థులన్న పవన్ కల్యాణ్

మిగిలిన వారు నామినేషన్లు ఉపసంహరించుకోవాలని సూచన

కూటమి స్ఫూర్తితో అధికారిక అభ్యర్థుల గెలుపుకు పనిచేయాలని పిలుపు

అమరావతి, అక్టోబర్27(సామాన్యుడి అస్త్రం)

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పొత్తులో భాగంగా పార్టీ అధికారికంగా బీఫామ్ జారీ చేసినవారే కూటమి అభ్యర్థులని, నామినేషన్లు వేసిన ఇతరులు వాటిని ఉపసంహరించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. కూటమి స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు.సీట్ల సర్దుబాటు ప్రక్రియ ఒక సవాల్ లాంటిదని, ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో దీనిని విజయవంతంగా పూర్తి చేశామని పవన్ తెలిపారు. అందరం కలిసి కూర్చుని చర్చించి అభ్యర్థుల జాబితాను ఖరారు చేశామన్నారు. కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పార్టీ కోసం త్యాగాలు చేసిన వారికి భవిష్యత్తులో తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రదర్శించిన ఐక్యతను మరోసారి స్థానిక ఎన్నికల్లోనూ చూపాలని నేతలకు పిలుపునిచ్చారు.సీట్ల సర్దుబాటు చర్చల సమయంలోనే ఆర్నబ్ తుపాన్ వచ్చిందని, అంతటి క్లిష్ట పరిస్థితుల్లోనూ సీఎం చంద్రబాబు తుపాన్‌పై సమీక్షలు నిర్వహించి యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని పవన్ గుర్తుచేశారు. సంక్షోభ సమయంలో ఆయన పనితీరు అందరికీ ఆదర్శమన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడంలో ప్రభుత్వం ఛాలెంజింగ్‌గా పనిచేస్తోందని, దేశానికి వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయని చెప్పారు. అదవితల్లి బాట కింద రూ.3,458 కోట్లతో 3,638 కిలోమీటర్ల రోడ్లు నిర్మించామని, పంచాయతీరాజ్ శాఖలో రూ.1.5 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు.

అర్ణబ్ ఎఫెక్ట్.. ఉత్తరాంధ్రలో పూర్తిగా మారిన వాతావరణం

పశ్చిమమధ్య బంగాళాఖాతంలో బలపడిన 'అర్ణబ్' తుపాను

గంటకు 20 కి.మీ వేగంతో ఏపీ తీరం వైపు వేగంగా కదులుతున్న అతి తీవ్ర తుపాను


రేపు ఉదయం బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం

తీరం దాటే సమయంలో గంటకు 125-135 కి.మీ. వేగంతో గాలులు

కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరిక

అమరావతి, అక్టోబర్27(సామాన్యుడి అస్త్రం)

పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణబ్' అతి తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వేగంగా దూసుకొస్తోంది. గడిచిన 6 గంటల్లో గంటకు 20 కిలోమీటర్ల వేగంతో కదులుతున్న ఈ తుపాను, ప్రస్తుతం విశాఖపట్నానికి 170 కి.మీ., కాకినాడకు 180 కి.మీ., మచిలీపట్నానికి 270 కి.మీ., బాపట్లకు 350 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తా జిల్లాల్లో వాతావరణం పూర్తిగా మారిపోయింది.'అర్ణబ్' ప్రభావంతో ఇప్పటికే శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, విశాఖ, అనకాపల్లి, కోనసీమ జిల్లాల్లో వర్షాలు ప్రారంభమయ్యాయి. ఈరోజు సాయంత్రం నుంచి పోలవరం, కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.తుపాను రేపు (బుధవారం) ఉదయానికి బాపట్ల-విశాఖపట్నం మధ్య, యానాంకు సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 125 నుంచి 135 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ, "తుపాను తీరం దాటే సమయంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి" అని సూచించారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. అధికార యంత్రాంగం సహాయక చర్యల కోసం సర్వసన్నద్ధంగా ఉంది.



కాకినాడకు 167 కి.మీ. దూరంలో ‘అర్ణబ్.. అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం

అర్ణబ్ తుపాను ముప్పుపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
కాకినాడ సమీపంలో కేంద్రీకృతమైన తుపాను
లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించాలని కలెక్టర్లకు ఆదేశం
సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బలగాల వినియోగం
విద్యుత్, రవాణా పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచన



అమరావతి, అక్టోబర్27,(సామాన్యుడి అస్త్రం)

బంగాళాఖాతంలో ఏర్పడిన ‘అర్ణబ్’ తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వేగంగా కదులుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. తుఫాను ప్రస్తుత పరిస్థితి, ప్రభుత్వ యంత్రాంగం సన్నద్ధత, ముందస్తు చర్యలపై అధికారులకు ఆయన కీలక దిశానిర్దేశం చేశారు.ప్రస్తుతం ఈ తుపాను కాకినాడ సమీపంలోని యానాంకు 167 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని, గత ఆరు గంటలుగా గంటకు 23 కిలోమీటర్ల వేగంతో తీరం వైపు దూసుకొస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాలపై తుపాను ప్రభావం, భారీ వర్షాల హెచ్చరికల గురించి సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు.సమీక్ష అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడటమే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో బాధితులకు అవసరమైన ఆహారం, తాగునీరు, ఇతర సౌకర్యాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.తుపాను ప్రభావంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని, ఈదురు గాలులకు చెట్లు, హోర్డింగులు కూలిపోతే తక్షణమే తొలగించి రవాణాకు ఆటంకాలు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. సహాయక చర్యల కోసం సిద్ధంగా ఉన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బలగాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ల ద్వారా క్షేత్రస్థాయి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, తక్షణమే స్పందించాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఇక ట్రిపుల్ ఇంజన్ సర్కార్.. స్థానిక ఎన్నికలపై చాలా కసరత్తు చేశాం: సీఎం చంద్రబాబు



స్థానిక ఎన్నికల సీట్లపై సార్వత్రిక ఎన్నికల కన్నా ఎక్కువ కసరత్తు చేశామన్న సీఎం
స్థానికాల్లోనూ గెలిచి ట్రిపుల్ ఇంజన్ వేగంతో అభివృద్ధి చేస్తామని వెల్లడి
గొడ్డలి పార్టీ తమ సహనాన్ని పరీక్షిస్తోందన్న చంద్రబాబు
కూటమి అభ్యర్థుల గెలుపు కోసం మూడు పార్టీల కార్యకర్తలు కలిసి పనిచేయాలని పిలుపు

అమరావతి, అక్టోబర్27,(సామాన్యుడి అస్త్రం)

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్డీఏ కూటమి పూర్తిస్థాయిలో కసరత్తు చేసిందని, ఈ ఎన్నికల్లో గెలిచి ట్రిపుల్ ఇంజన్ సర్కార్ వేగంతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేడు జరిగిన ఎన్డీఏ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల సీట్ల సర్దుబాటుపై తాను, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలిసి ఎన్నడూ చేయనంత కసరత్తు చేశామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఇంతగా శ్రమించలేదని, ఎంపీటీసీ స్థాయి వరకు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించామని వివరించారు.ఈ సందర్భంగా ప్రత్యర్థి పార్టీపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. “మా ప్రభుత్వ సహనాన్ని, సంయమనాన్ని గొడ్డలి పార్టీ దుర్వినియోగం చేస్తోంది. వాళ్లు సొంత కుటుంబంలోనే సంక్షోభాన్ని సృష్టించుకున్నారు. ఆస్తుల కోసం సొంత చెల్లెల్ని, తల్లిని మోసం చేస్తున్నారు. వారి ఆలోచన ప్యాలెస్ కోసం అయితే, మా ఆలోచన, తపన పేద ప్రజల కోసం” అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. నేరాలు, ఘోరాలు చేసే పార్టీ సృష్టించే అడ్డంకులను దాటుకుని ముందుకు వెళతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే లక్ష్యంగా కూటమిగా ముందుకెళుతున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. “కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంతో డబుల్ ఇంజన్ సర్కార్‌గా ఉన్నాం. ఇప్పుడు స్థానిక సంస్థల్లోనూ కూటమిని గెలిపిస్తే ట్రిపుల్ ఇంజన్ వేగంతో అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ ఎన్నికల్లో కూటమికి మద్దతు పలికి ఒక ట్రెండ్ సెట్ చేయాలని ప్రజలను కోరుతున్నాను” అని ఆయన పిలుపునిచ్చారు.పార్టీ నిర్ణయానికి కట్టుబడి బీ-ఫాం పొందిన అభ్యర్థుల గెలుపుకోసమే అందరూ పనిచేయాలని ఆయన నేతలకు, కార్యకర్తలకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ వ్యవహరించవద్దని సూచించారు. కొన్ని కారణాల వల్ల ఈ ఎన్నికల్లో సీట్లు పొందలేని నేతలకు భవిష్యత్తులో తప్పక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు సమష్టిగా పనిచేసి కూటమి అభ్యర్థుల విజయాన్ని ఖాయం చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

మొదలైన తుపాను ప్రభావం.. విశాఖలో విరిగిపడుతున్న చెట్లు, ఉత్తరాంధ్రలో హై అలర్ట్

ఉత్తరాంధ్రపై అర్ణబ్ తుపాను పంజా
విశాఖలో ఈదురుగాలులకు నేలకూలిన చెట్లు, బీచ్‌ల మూసివేత
యానాం సమీపంలో రేపు తీరం దాటనున్న అతి తీవ్ర తుపాను
కోస్తా జిల్లాల్లో స్కూళ్లకు సెలవులు, సహాయక కేంద్రాల ఏర్పాటు
ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ప్రభుత్వ ఆదేశాలు

అమరావతి, అక్టోబర్27,(సామాన్యుడి అస్త్రం)

అర్ణబ్ తుపాను ప్రభావం ఉత్తరాంధ్ర జిల్లాలపై, ముఖ్యంగా విశాఖపట్నంపై స్పష్టంగా కనిపించడం ప్రారంభమైంది. మంగళవారం ఉదయం నుంచి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షం నగరంలోని పలు ప్రాంతాలను ముంచెత్తింది. గాలి తీవ్రతకు మహారాణిపేట అంగడిదిబ్బ వద్ద ఓ చెట్టు విరిగి పాన్ షాపుపై పడటంతో అది ధ్వంసమైంది. రామ్ నగర్ సేవాసదన్ స్కూల్ సమీపంలో మరో చెట్టు రోడ్డుకు అడ్డంగా కూలిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తుపాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు విశాఖలోని ఆర్‌కే బీచ్, రుషికొండ బీచ్‌లను పూర్తిగా మూసివేశారు. పర్యాటకులు, స్థానికులు సముద్ర తీరానికి రావద్దని తీవ్రంగా హెచ్చరించారు.తుపాను ప్రభావం శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోనూ అధికంగా ఉంది. శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం, గార, లావేరు, ఆమదాలవలస, పొందూరు సహా 12 మండలాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు 4.65 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ వరి పంట కోతకు సిద్ధంగా ఉండగా, ఈదురుగాలులకు పంట నేలవాలుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతానికి వరి కోతలు చేపట్టవద్దని వ్యవసాయ అధికారులు సూచించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కంట్రోల్ రూమ్‌ల ద్వారా పరిస్థితిని సమీక్షిస్తూ, జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. విజయనగరం జిల్లాలోనూ పలుచోట్ల ఈదురుగాలులతో వర్షాలు పడుతుండటంతో, కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి లోతట్టు ప్రాంతాల ప్రజలను సహాయక కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. జిల్లాలో ఈరోజు, రేపు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, కోనసీమ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తీరప్రాంత, లోతట్టు గ్రామాల్లోని ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు, సహాయక కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు.మూడు జిల్లాల్లో 24 గంటల పాటు కంట్రోల్ రూమ్‌లు పనిచేయాలని, సహాయక కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి, మొక్కజొన్న, పత్తి పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని, తుపాను బలహీనపడిన తర్వాత గ్రామస్థాయిలో ఆస్తి, పంట నష్టాన్ని అంచనా వేయాలని పేర్కొన్నారు.భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకారం.. ‘అర్ణబ్’ అతి తీవ్ర తుపానుగా మారి, అక్టోబర్ 28వ తేదీ మధ్యాహ్నానికి బాపట్ల, విశాఖపట్నం మధ్య యానాం సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగానికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు.

సీఎం చంద్రబాబు కృషి వల్లే సమన్వయం: మాధవ్ ప్రశంస



‘చెప్పాం.. చేస్తున్నాం’ నినాదంతో స్థానిక ఎన్నికలకు వెళ్తున్నామన్న మాధవ్
కూటమిలో కిందిస్థాయి వరకు సీట్ల సర్దుబాటు పూర్తయిందని వెల్లడి
ప్రత్యర్థుల ఆశలకు అవకాశం ఇవ్వలేదని వ్యాఖ్య

అమరావతి, అక్టోబర్27,(సామాన్యుడి అస్త్రం)

“చెప్పాం.. చేస్తున్నాం” అనే నినాదంతో రాష్ట్రంలో మంచి వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... పాలక కూటమిలోని మూడు పార్టీలు సుదీర్ఘ కసరత్తు తర్వాత ఏకతాటిపైకి వచ్చాయని, కింది స్థాయిలోనూ సమన్వయంతో సీట్ల సర్దుబాటు చేసుకుని ఎన్నికల బరిలో నిలిచామని స్పష్టం చేశారు.కూటమిలో బీటలు వస్తాయనే ప్రత్యర్థుల ఆశలకు తాము ఏమాత్రం అవకాశం ఇవ్వలేదని మాధవ్ అన్నారు. ఈ ఐక్యతతోనే సూపర్ ఎల్‌నినో వంటి సవాళ్లను అధిగమించి సుపరిపాలన అందిస్తున్నామని చెప్పారు. అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి జరగాలనే లక్ష్యంతోనే స్థానిక ఎన్నికలకు వెళ్తున్నామని, ఇందుకు ప్రజలందరి ఆశీస్సులు కావాలని కోరారు.ఈ స్థానిక ఎన్నికలు ఎంతో కీలకమైనవని మాధవ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మూడు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య సమన్వయం చాలా గొప్పగా ఉందని కొనియాడారు. సార్వత్రిక ఎన్నికల్లో చూపిన ఐక్యతతోనే స్థానిక సమరంలోనూ కలిసికట్టుగా ముందుకు వెళ్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ముంచుకొస్తున్న ఆర్నబ్ తుపాను.. యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన పవన్

ప్రజల ప్రాణాలను కాపాడటమే తొలి ప్రాధాన్యమన్న పవన్ కల్యాణ్
లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశం
తుపాను ప్రభావం తగ్గే వరకు సిబ్బందికి సెలవుల రద్దు

అమరావతి, అక్టోబర్27,(సామాన్యుడి అస్త్రం)

బంగాళాఖాతంలో ఏర్పడిన ‘ఆర్నబ్’ తీవ్ర తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తున్న నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం అప్రమత్తమైంది. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) శాఖల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. తుపాను ముప్పును ఎదుర్కొనేందుకు తీర ప్రాంత జిల్లాల యంత్రాంగం పూర్తి సన్నద్ధతతో ఉండాలని ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. తీర ప్రాంతాలు, లోతట్టు గ్రామాలు, మత్స్యకార ఆవాసాల్లోని ప్రజలను తక్షణమే గుర్తించి, సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులకు సూచించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, పారిశుద్ధ్యం, జనరేటర్లతో పాటు వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గర్భిణులు, చిన్నారులు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.తుపాను ప్రభావం పూర్తిగా తొలగిపోయే వరకు తన పరిధిలోని శాఖల సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ ప్రకటించారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించాలన్నారు. ప్రజలు కూడా అధికార యంత్రాంగానికి సహకరించి, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని విజ్ఞప్తి చేశారు.భారత వాతావరణ శాఖ (xవీణ) అంచనాల ప్రకారం, ఆర్నబ్ తుపాను రేపు ఉదయం బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని అధికారులు హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా తుపాను కదలికలను నిరంతరం గమనిస్తూ, ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



‘బ్రేకింగ్ బ్యాడ్’ తర్వాత ఇప్పుడు ‘ప్రిజన్ బ్రేక్’



తేని జైలు నుంచి 17 మంది విచారణ ఖైదీలు పరారీ
కావడంతో దుమారం
సీఎం విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం చేతకానిదని స్టాలిన్ ఆరోపణ
ఇది 1995 తర్వాత జరిగిన అతిపెద్ద జైలు ఘటన అని వ్యాఖ్య

న్యూఢిల్లీ, అక్టోబర్27(సామాన్యుడి అస్త్రం)

తమిళనాడులోని తేని జిల్లాలో జరిగిన జైలు ఘటనపై డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్, అధికార టీవీకే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపిస్తూ, ప్రముఖ వెబ్ సిరీస్‌ల పేర్లతో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ‘బ్రేకింగ్ బ్యాడ్’ తర్వాత ఇప్పుడు ‘ప్రిజన్ బ్రేక్’ మొదలైందని ఆయన ఎద్దేవా చేశారు.తేని జిల్లాలోని తెక్కంపట్టి సబ్ జైలు నుంచి నిన్న రాత్రి 17 మంది విచారణ ఖైదీలు పరారైన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో స్పందించిన స్టాలిన్... సీఎం విజయ్ పరిపాలన వైఫల్యంపై విమర్శలు చేశారు. “బ్రేకింగ్ బ్యాడ్ తర్వాత ఇప్పుడు తమిళనాడులో ప్రిజన్ బ్రేక్ కూడా మొదలైంది. బెయిల్‌పై బయటకు వచ్చిన వారినే పర్యవేక్షించడం లేదనుకున్నా. కానీ ఈ చేతకాని ప్రభుత్వ హయాంలో జైళ్లలో ఉన్న ఖైదీలు కూడా సులభంగా తప్పించుకుంటున్నారు” అని ఆయన వ్యాఖ్యానించారు.1995 తర్వాత ఇంత పెద్ద సంఖ్యలో ఖైదీలు తప్పించుకోవడం ఇదే మొదటిసారని స్టాలిన్ గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం ప్రజలను రక్షించలేదని, ప్రజలకు స్వీయరక్షణే శరణ్యమని ఆయన అన్నారు. ఇటీవల టీవీకే పార్టీ నేత ఒకరు నార్కోటిక్స్ కేసులో పట్టుబడినప్పుడు స్టాలిన్ ఆ పార్టీని ‘బ్రేకింగ్ బ్యాడ్ పార్టీ’ అని విమర్శించిన విషయం తెలిసిందే.తేని జైలు ఘటనలో, ఓ ఖైదీకి మూర్ఛ వచ్చిందని నమ్మించిన ఖైదీలు, సెల్‌లోకి వచ్చిన గార్డులపై దాడి చేసి పరారయ్యారు. ఈ ఘటన తర్వాత అప్రమత్తమైన పోలీసులు, పరారైన వారిని పట్టుకోవడానికి 17 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు నలుగురు ఖైదీలను తిరిగి అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులుగా తొమ్మిది మంది జైలు సిబ్బందిని సస్పెండ్ చేశారు. ముఖ్యమంత్రి విజయ్ వద్దే హోం శాఖ ఉండటంతో, విపక్షాల విమర్శలకు ఆయన నేరుగా సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఫారం-6లో మార్పుల్లేవ్.. నిర్ణయాలన్నీ ఏకగ్రీవమే: సుప్రీంకోర్టుకు ఈసీ స్పష్టత



ఓటర్ల నమోదు ఫారం-6లో ఎలాంటి మార్పులు చేయలేదని సుప్రీంకోర్టుకు చెప్పిన ఈసీ
ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగా తీసుకున్నామని వెల్లడి
కొత్తగా చేర్చిన డిక్లరేషన్, దరఖాస్తుదారుల సౌలభ్యం కోసమేనని వివరణ
వార్తాపత్రికల కథనాల ఆధారంగా దాఖలైన పిటిషన్లను కొట్టివేయాలని కోరిన ఈసీ

న్యూఢిల్లీ, అక్టోబర్27

ఓటర్ల జాబితాలో పేర్ల నమోదుకు ఉపయోగించే ఫారం-6లో ఎలాంటి మార్పులు చేయలేదని భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సుప్రీంకోర్టుకు స్పష్టం చేసింది. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు సంబంధించి జారీ చేసిన ఆదేశాల ద్వారా ఫారం-6ను సవరించారంటూ వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తేల్చిచెప్పింది. ఈ మేరకు సోమవారం సుప్రీంకోర్టులో ఒక కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది.ఎస్ఐఆర్ ఆదేశాల్లో భాగంగా జతచేసిన డిక్లరేషన్ అనేది ఫారం-6లో భాగం కాదని, అది ఒక ప్రత్యేక పత్రమని ఈసీ తన అఫిడవిట్‌లో వివరించింది. దరఖాస్తుదారుల అర్హతను సులభంగా నిర్ధారించేందుకే ఈ ఏర్పాటు చేశామని పేర్కొంది. ఈ డిక్లరేషన్ ద్వారా దరఖాస్తుదారులు తమ కుటుంబ సభ్యుల (తల్లిదండ్రులు/తాతయ్యలు) వివరాలను గత ఓటర్ల జాబితాలతో అనుసంధానించవచ్చని, దీనివల్ల అదనపు పత్రాలు సమర్పించాల్సిన అవసరం తగ్గుతుందని తెలిపింది. ఫారం-6ను సవరించే అధికారం కేవలం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని, తమకు లేదని స్పష్టం చేసింది.ఎస్ఐఆర్‌కు సంబంధించిన అన్ని నిర్ణయాలు ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఎన్నికల సంఘం నొక్కి చెప్పింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఇతర కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి ముగ్గురూ కలిసి ఆమోదించిన తర్వాతే ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపింది. కమిషనర్ల మధ్య విభేదాలు ఉన్నాయని వచ్చిన వార్తలను ఖండించింది. ఫైళ్లు ఒక కమిషనర్ నుంచి మరో కమిషనర్‌కు, చివరకు సీఈసీ వద్దకు వెళ్తాయని, ముగ్గురి సంతకాలతోనే నిర్ణయాలు అమలవుతాయని తమ అంతర్గత ప్రక్రియను వివరించింది.కేవలం వార్తాపత్రికల కథనాలను ఆధారంగా చేసుకుని దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేయాలని ఈసీ సుప్రీంకోర్టును కోరింది. చట్టప్రకారం వార్తా కథనాలకు సాక్ష్యంగా ఎలాంటి విలువ ఉండదని వాదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324, ప్రజాప్రాతినిధ్య చట్టం పరిధిలోనే తాము వ్యవహరించామని స్పష్టం చేసింది. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టనుంది.

పండగ పూట ర్యాలీ వద్దు..
రాహుల్‌కు ఢిల్లీ వ్యాపారుల వినతి..



నవంబర్ 1న తలపెట్టిన ర్యాలీని వాయిదా వేయాలని రాహుల్‌ను కోరిన ఢిల్లీ వ్యాపారులు
దీపావళి సీజన్‌లో వ్యాపారాలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆందోళన
ర్యాలీ జరిగితే రూ.10,000 కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా
సీఈసీకి వ్యతిరేకంగా ఈ నిరసన కార్యక్రమం చేపడుతోన్న ‘ఇండియా’ కూటమి
వ్యాపారుల విజ్ఞప్తిని పరిశీలిస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే హామీ

న్యూఢిల్లీ, అక్టోబర్27,(సామాన్యుడి అస్త్రం)

దేశ రాజధాని ఢిల్లీలో పండగ వాతావరణం నెలకొన్న వేళ, రాజకీయ వేడి రాజుకుంది. నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో ‘ఇండియా’ కూటమి తలపెట్టిన భారీ ర్యాలీని వాయిదా వేయాలని ఢిల్లీకి చెందిన వ్యాపారులు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మరోసారి విజ్ఞప్తి చేశారు. దీపావళి పండుగకు కొన్ని రోజుల ముందు ఈ ర్యాలీ నిర్వహించడం వల్ల తమ వ్యాపారాలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, సుమారు రూ.10,000 కోట్ల మేర నష్టం వాటిల్లుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) ప్రతినిధులు ఈ మేరకు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు లేఖ రాశారు. ఈ ర్యాలీకి దాదాపు 10 లక్షల మంది ప్రజలు, 15,000 నుంచి 20,000 బస్సులు వచ్చే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. దీనివల్ల మధ్య ఢిల్లీలో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోతుందని, పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేయడం, రోడ్లు మూసివేయడం, మెట్రో స్టేషన్లను నిలిపివేయడం వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. రామ్‌లీలా మైదానానికి 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్న చాందినీ చౌక్, సదర్ బజార్, చావ్డీ బజార్, కశ్మీరీ గేట్ వంటి ప్రధాన హోల్‌సేల్ మార్కెట్లపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుందని వారు పేర్కొన్నారు.సీటీఐ ఛైర్మన్ బ్రిజేష్ గోయల్ మాట్లాడుతూ.. ధన్‌త్రయోదశి (నవంబర్ 6), దీపావళి (నవంబర్ 8)కి వారం ముందు నుంచే పండుగ కొనుగోళ్లు ఊపందుకుంటాయని తెలిపారు. ఇటీవలే జరిగిన కొన్ని నిరసనల కారణంగా ఇప్పటికే వ్యాపార వర్గాలు రూ.3,000 కోట్ల నష్టాన్ని చవిచూశాయని, ఇప్పుడు ఈ ర్యాలీ కూడా జరిగితే నష్టం రూ.10,000 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. అందువల్ల ఈ కార్యక్రమాన్ని నవంబర్ 10 తర్వాత నిర్వహించాలని వారు కోరారు.వ్యాపారుల అభ్యర్థనపై రాహుల్ గాంధీ ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ప్రభుత్వమే మెట్రోను నిలిపివేసి, రోడ్లను మూసివేస్తోందని ఆరోపించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాని మోదీ తొలగిస్తే, 30 సెకన్లలో నిరసనలు ఆగిపోతాయని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు, మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ వ్యాపారుల విజ్ఞప్తిని పరిశీలిస్తామని సూచనప్రాయంగా తెలిపారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు, ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు వ్యతిరేకంగా ఈ ర్యాలీని ‘ఇండియా’ కూటమి ప్లాన్ చేసింది. దీంతో పండుగ సీజన్‌లో వ్యాపారుల ప్రయోజనాలు, రాజకీయ పార్టీల నిరసన హక్కు మధ్య నెలకొన్న ఈ ప్రతిష్ఠంభనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

చెంబరంబాక్కం రిజర్వాయర్‌కు సీఎం విజయ్..



చెంబరంబాక్కం రిజర్వాయర్‌ను తనిఖీ చేసిన సీఎం విజయ్
రిజర్వాయర్‌ను 24/7 పర్యవేక్షించాలని సూచన
తుపాను ముప్పు నేపథ్యంలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం

న్యూఢిల్లీ, అక్టోబర్27,(సామాన్యుడి అస్త్రం)

తమిళనాడులో ఈశాన్య రుతుపవనాలు, తుపాను హెచ్చరికల నేపథ్యంలో ముఖ్యమంత్రి విజయ్ క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టారు. 2015 నాటి చెన్నై వరద విపత్తు పునరావృతం కాకుండా చూసేందుకు ఆయన చెన్నై శివారులోని చెంబరంబాక్కం రిజర్వాయర్‌ను స్వయంగా తనిఖీ చేశారు. నీటిమట్టం, ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.రిజర్వాయర్‌ను 24 గంటలూ పర్యవేక్షించాలని, నీటి విడుదల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని విజయ్ ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వరద ముంపునకు తావివ్వకుండా నీటిని దశలవారీగా నియంత్రిత పద్ధతిలో విడుదల చేయాలని సూచించారు. నీటిని విడుదల చేసే ముందు ప్రజలకు సమాచారం ఇవ్వడంతో పాటు, పోలీసు, రెవెన్యూ, చెన్నై నగర పాలక సంస్థలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.2015లో భారీ వర్షాల సమయంలో చెంబరంబాక్కం నుంచి అకస్మాత్తుగా నీటిని విడుదల చేయడం వల్లే చెన్నై నగరం ఘోర విపత్తును చవిచూసిందన్న విమర్శలున్నాయి. ఆ ఘటనలో 400 మందికి పైగా మరణించగా, లక్షలాది ఇళ్లు నీట మునిగాయి. ఈ నేపథ్యంలో సీఎం విజయ్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ విషయంపై ‘తమిళగ వెట్రి కళగం’ (టీవీకే) ప్రతినిధి ఎం.సత్యకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. “2015లో నాటి ముఖ్యమంత్రి జయలలిత అనుమతి కోసం అధికారులు ఆలస్యం చేయడం వల్లే విపత్తు సంభవించింది. అలాంటిది మళ్లీ జరగకూడదు. ముఖ్యమంత్రే స్వయంగా రిజర్వాయర్‌కు రావడం అధికారులకు బలమైన సందేశం. మాకు అధికారులపై నమ్మకం లేదు, ఆటలు ఆడవద్దని హెచ్చరిస్తున్నాం” అని ఆయన అన్నారు.

నిరుద్యోగులకు రైల్వే శాఖ శుభవార్త..

దేశవ్యాప్తంగా స్టేషన్ మాస్టర్ పోస్టుల భర్తీకి రైల్వే శాఖ నోటిఫికేషన్
మంగళవారం నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియ
నవంబర్ 25 దరఖాస్తులకు చివరి తేదీగా ప్రకటన
అత్యధికంగా ముంబైలో 177, జమ్మూ-శ్రీనగర్‌లో 122 ఖాళీలు

న్యూఢిల్లీ, అక్టోబర్27(సామాన్యుడి అస్త్రం)

నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు భారతీయ రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. దేశవ్యాప్తంగా వివిధ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డుల (పరిధిలో 1,265 స్టేషన్ మాస్టర్ పోస్టుల భర్తీకి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసింది. సెంట్రలైజ్డ్ ఎంప్లాయ్‌మెంట్ నోటీస్ (జఱుచీ) నెం. 08/2026 కింద ఈ నియామక ప్రక్రియను చేపడుతున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.ఈ పోస్టులకు మంగళవారం నుంచే ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. అర్హులైన అభ్యర్థులు నవంబర్ 25, 2026 వరకు తమ దరఖాస్తులను సమర్పించవచ్చని రైల్వే శాఖ స్పష్టం చేసింది. దేశంలోని వివిధ రైల్వే జోన్‌లలో ఈ ఖాళీలు అందుబాటులో ఉండటంతో, అభ్యర్థులు తమకు అనువైన ప్రాంతంలో పోటీ పడేందుకు అవకాశం లభించిందిమొత్తం ఖాళీల్లో అత్యధికంగా ఆర్ఆర్‌బీ ముంబై పరిధిలో 177 పోస్టులు ఉండగా, ఆ తర్వాత జమ్మూ-శ్రీనగర్‌లో 122, చెన్నైలో 119 పోస్టులు ఉన్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే ముందు అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా అర్హతలు, పరీక్షా విధానం, సిలబస్, ఖాళీల వివరాలు వంటి పూర్తి సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని రైల్వే మంత్రిత్వ శాఖ సూచించింది.



ప్రత్యేక టికెట్ తనిఖీ డ్రైవ్

ఇదిలా ఉండగా, సెంట్రల్ రైల్వే నెట్‌వర్క్‌లో అక్టోబర్ 31 వరకు ప్రత్యేక టికెట్ తనిఖీ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రైల్వే శాఖ మరో ప్రకటనలో తెలిపింది. రాయితీ టికెట్లు, రిజర్వేషన్ కోటాలు, రైల్వే పాస్‌లు, గ్రూప్ బుకింగ్‌లపై ప్రధానంగా దృష్టి సారించి ఈ తనిఖీలు చేపడుతున్నారు.ప్రయాణికులు రాయితీలు, కోటాల కింద ప్రయాణిస్తున్నట్లయితే తమ అర్హతను నిరూపించేందుకు ఒరిజినల్ గుర్తింపు కార్డును తప్పనిసరిగా చూపించాలని టికెట్ తనిఖీ సిబ్బంది స్పష్టం చేస్తున్నారు. ఆధార్, పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ, ప్రభుత్వ గుర్తింపు కార్డు, విద్యార్థి ఐడీ కార్డు వంటివాటిని అసలు పత్రాల రూపంలోనే చూపించాలి. ఫోన్‌లో ఉన్న ఫోటో లేదా జిరాక్స్ కాపీలను అంగీకరించబోమని అధికారులు తేల్చిచెప్పారు. రైల్వే స్టేషన్లతో పాటు లోకల్ రైళ్లలోనూ ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి.

అరగంట కఠిన వ్యాయామం చేసినా క్యాన్సర్ ముప్పు

కదలికలు తగ్గితే కండరాల బలం, జీవక్రియలపై ప్రభావం పడొచ్చంటున్న వైద్యులు

అధిక బరువు కనీసం 13 రకాల క్యాన్సర్ల ముప్పుతో సంబంధం కలిగి ఉందని వెల్లడి

పెద్దపేగు, కాలేయం, రొమ్ము క్యాన్సర్లు ప్రమాదం ఉందంటున్న డాక్టర్లు

పెద్దలు వారానికి 150-300 నిమిషాల మితమైన వ్యాయామం చేయాలని సూచన

పని మధ్యలో లేచి నడవడం, సాగదీత వ్యాయామాలు చేయడం మంచిదని సలహా



రోజూ అరగంట వ్యాయామం చేస్తున్నారు.. మిగతా సమయమంతా ఆఫీసులో కుర్చీకి, ఇంట్లో సోఫాకు అతుక్కుపోతున్నారా? అయితే మీ ఆరోగ్యంపై మరోసారి దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రోజూ వ్యాయామం చేయడం మంచిదే అయినా, రోజులో ఎక్కువ గంటలు కదలకుండా కూర్చోవడం వల్ల కలిగే ప్రమాదాలను అది పూర్తిగా తొలగించలేదని చెబుతున్నారు. శారీరక శ్రమ లేకపోవడం, అధిక బరువు కలిసి జీవక్రియల్లో మార్పులకు దారితీయడంతో పాటు కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పును పెంచవచ్చని వివరిస్తున్నారు. ఎక్కువసేపు కదలకుండా ఉండటం వల్ల కండరాల బలం తగ్గడం, శరీర భంగిమ దెబ్బతినడం, రక్తంలో చక్కెర స్థాయుల నియంత్రణలో ఇబ్బందులు తలెత్తవచ్చని డాక్టర్లు తెలిపారు.

అధిక బరువుతో క్యాన్సర్ ముప్పు ఎలా?

శరీరంలో కొవ్వు కేవలం శక్తిని నిల్వ చేయడానికే పరిమితం కాదు. అది హార్మోన్లపై ప్రభావం చూపడంతో పాటు శరీరంలో ఇన్ఫ్లమేషన్ సంబంధిత ప్రక్రియలను ప్రేరేపించవచ్చు. అధిక కొవ్వు వల్ల ఇన్సులిన్ నిరోధకత పెరిగి, కణాల పెరుగుదలను ప్రభావితం చేసే మార్పులు చోటుచేసుకోవచ్చు. మెనోపాజ్ తర్వాత అధిక కొవ్వు కణజాలం నుంచి ఈస్ట్రోజెన్ ఎక్కువగా ఉత్పత్తి కావడం కూడా రొమ్ము, గర్భాశయ అంతర్గత పొర క్యాన్సర్ల ముప్పుతో సంబంధం కలిగి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.అధిక శరీర బరువుకు కనీసం 13 రకాల క్యాన్సర్లతో సంబంధం ఉన్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి. వీటిలో పెద్దపేగు, మూత్రపిండాలు, కాలేయం, క్లోమం, అండాశయాలు, థైరాయిడ్, రొమ్ము క్యాన్సర్లు ఉన్నాయి. అయితే అధిక బరువు ఉన్న ప్రతి ఒక్కరికీ క్యాన్సర్ వస్తుందని దీని అర్థం కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

రోజంతా కదలిక ఉండాలి

పెద్దలకు వారానికి 150-300 నిమిషాల మితమైన వ్యాయామం లేదా 75-150 నిమిషాల తీవ్ర వ్యాయామం ఉపయోగకరమని వైద్యులు సూచిస్తున్నారు. వేగంగా నడవడం, సైక్లింగ్, ఈత వంటి కార్యకలాపాలు ఇందులో భాగం కావచ్చు. అయితే వ్యాయామ సమయంతో పాటు రోజంతా కదలికను కొనసాగించడం కూడా ముఖ్యమే.ఎక్కువసేపు కూర్చొని పనిచేసేవారు మధ్యమధ్యలో లేచి నడవాలి. ఫోన్‌లో మాట్లాడేటప్పుడు నిలబడటం, వీలైతే మెట్లు ఎక్కడం, పని మధ్యలో సాగదీత వ్యాయామాలు చేయడం అలవాటు చేసుకోవాలి. గంటల తరబడి ఒకే చోట కూర్చోకుండా చిన్న విరామాలు తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.పొగాకు వాడకాన్ని నివారించడం, మద్యానికి దూరంగా ఉండటం, పోషకాహారం తీసుకోవడం, ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడం, వయసు, వ్యక్తిగత ముప్పును బట్టి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవడం కూడా నివారణలో భాగమే. ఒక్క అలవాటుతో క్యాన్సర్‌ను పూర్తిగా నివారించలేమని, అయితే రోజువారీ జీవనశైలిలో చిన్న మార్పులు ఆరోగ్యానికి మేలు చేస్తాయని వైద్యులు చెబుతున్నారు.

ఉపవాసం.. షుగర్ ఉన్నవాళ్లు చేయొచ్చా?

ఇన్సులిన్ వాడేవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచన

షుగర్ తగ్గినా, పెరిగినా ప్రమాదమేనని హెచ్చరిక

ఉపవాస సమయంలో గ్లూకోజ్ పరీక్షలు అవసరమని సూచన

తల తిరగడం, వణుకు వస్తే ఉపవాసం ఆపాలని హితవు

వైద్యుడి సలహా తీసుకున్న తర్వాతే ఉపవాసం ప్రారంభిస్తే మేలు





నవరాత్రి ఉత్సవాలు, పండుగలు, ప్రత్యేక శుభసందర్భాల్లో చాలామంది ఉపవాసం ఉంటారు. కొందరు రోజంతా ఆహారం తీసుకోకుండా ఉంటే.. మరికొందరు పండ్లు, పాలు, తేలికపాటి ఆహారంతో సరిపెట్టుకుంటారు. అయితే మధుమేహం (డయాబెటిస్) ఉన్నవారికి ఉపవాసం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు అవసరం. ఎందుకంటే ఆహారం తీసుకునే సమయం, పరిమాణం మారితే రక్తంలో చక్కెర స్థాయులు కూడా మారవచ్చు. మందులు వాడుతున్నవారిలో ఈ మార్పులు కొన్నిసార్లు ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది.అయితే షుగర్ ఉన్నవారంతా ఉపవాసానికి దూరంగా ఉండాలా? లేదా కొందరు వైద్యుల సలహాతో చేయవచ్చా? ఉపవాసం చేయాలని నిర్ణయించుకుంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

షుగర్ ఉన్నవాళ్లు ఉపవాసం చేయవచ్చా?

దీనికి అందరికీ వర్తించే ఒక సమాధానమంటూ లేదు. మధుమేహం రకం, రక్తంలో చక్కెర నియంత్రణ, వాడుతున్న మందులు, గతంలో షుగర్ బాగా తగ్గిన సందర్భాలు, ఇతర ఆరోగ్య సమస్యలు వంటి అంశాలపై ఉపవాసం సురక్షితమా? కాదా? అనేది ఆధారపడి ఉంటుంది.టైప్-1 డయాబెటిస్ ఉన్నవాళ్లు, ఇన్సులిన్ తీసుకునేవారు, తరచూ షుగర్ పడిపోయే సమస్య ఎదుర్కొనేవారు, మూత్రపిండాలు లేదా గుండె సంబంధిత సమస్యలున్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలి. గర్భిణుల్లో మధుమేహం ఉన్నా ఉపవాసం విషయంలో ప్రత్యేక వైద్య సలహా అవసరం. ఇలాంటి వారు స్వయంగా నిర్ణయం తీసుకోకుండా ముందుగా వైద్యుడిని సంప్రదించాలి.మధుమేహం నియంత్రణలో ఉండి, ఇతర సమస్యలు లేని కొందరు వైద్యుల పర్యవేక్షణలో ఉపవాసం చేయగలిగినా.. అది అందరికీ సురక్షితమని భావించకూడదు.

ఉపవాసం చేస్తే షుగర్ స్థాయుల్లో ఎలాంటి మార్పులొస్తాయి?

ఆహారం తీసుకోకుండా ఎక్కువసేపు ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయి తగ్గిపోవచ్చు. ముఖ్యంగా ఇన్సులిన్, కొన్ని రకాల షుగర్ మందులు వాడేవారిలో ఈ ప్రమాదం ఎక్కువ. చెమటలు పట్టడం, చేతులు వణకడం, గుండె వేగంగా కొట్టుకోవడం, ఆకలి, తల తిరగడం, గందరగోళం వంటి లక్షణాలు కనిపించవచ్చు.మరోవైపు మందులు సరిగా తీసుకోకపోవడం, ఉపవాసం విరమించిన తర్వాత ఒకేసారి ఎక్కువ ఆహారం తినడం వల్ల షుగర్ స్థాయులు పెరగొచ్చు. నీళ్లు తక్కువగా తాగితే డీహైడ్రేషన్ సమస్య కూడా రావచ్చు. ముఖ్యంగా టైప్-1 డయాబెటిస్ ఉన్నవారిలో ఇన్సులిన్ మోతాదును తగ్గించడం లేదా మానేయడం వల్ల డయాబెటిక్ కీటోఅసిడోసిస్ అనే తీవ్రమైన సమస్య తలెత్తవచ్చు.

ఉపవాసం చేయాలనుకుంటే ఈ జాగ్రత్తలు తప్పనిసరి

ముందుగానే వైద్యుడిని సంప్రదించండి. ఉపవాసం చేయవచ్చా? ఎంతసేపు చేయవచ్చు? మందుల సమయాల్లో మార్పులు అవసరమా? అనే విషయాలను తెలుసుకోండి. షుగర్ మందులు లేదా ఇన్సులిన్ మోతాదును స్వయంగా తగ్గించడం, మానేయడం ప్రమాదకరం. ఉపవాస సమయంలోనూ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను గమనించండి. గ్లూకోజ్ పరీక్ష కోసం వేలికి సూది గుచ్చడం ఉపవాసాన్ని కొనసాగించడానికి అడ్డంకి కాకూడదనే విషయాన్ని మీ వైద్యుడితో చర్చించండి.నీళ్లు తాగకుండా ఉండే ఉపవాసం చేస్తే డీహైడ్రేషన్ ప్రమాదం పెరుగుతుంది. ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్యుడి సూచనలు పాటించండి. ఒకేసారి ఎక్కువ ఆహారం, తీపి పదార్థాలు తీసుకోకుండా సమతుల ఆహారం తీసుకోండి.

ఎప్పుడు ఉపవాసం ఆపేయాలి?

షుగర్ స్థాయి 70 ఎమ్‌జీ/డీఎల్ కంటే తగ్గినా, చాలా ఎక్కువగా ఉన్నా లేదా చెమటలు పట్టడం, వణుకు, తల తిరగడం, తీవ్రమైన నీరసం వంటి లక్షణాలు కనిపించినా ఉపవాసాన్ని కొనసాగించకూడదు. గందరగోళం, స్పృహ కోల్పోవడం, వాంతులు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలుంటే అత్యవసర వైద్యసాయం తీసుకోవాలి. ఉపవాసం ఆపాల్సిన నిర్దిష్ట పరిమితులను ముందుగానే వైద్యుడితో నిర్ణయించుకోవడం మంచిది. గమనిక: ఈ సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. వైద్యుల సలహాలుగా భావించొద్దు. ఎలాంటి ఆరోగ్య సమస్యలున్నా, ఆహార అలవాట్లలో మార్పులు చేసుకోవాలన్నా కచ్చితంగా వైద్యులను సంప్రదించాలి.

గర్భిణులు నవరాత్రి ఉపవాసం చేస్తున్నారా?



గర్భధారణ సమయంలో నవరాత్రి ఉపవాసాలపై వైద్యుల హెచ్చరిక

దీర్ఘకాలిక ఉపవాసం, పోషకాహార లోపం తల్లి, బిడ్డల ఆరోగ్యానికి ముప్పు

ఉపవాసానికి ముందు తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలని నిపుణుల సూచన

పాలు, పండ్లు, నట్స్ తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం సురక్షితం

దేశవ్యాప్తంగా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ తొమ్మిది రోజుల పాటు చాలామంది భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు పాటిస్తారు. అయితే, గర్భవతులు ఇలా ఉపవాసం ఉండటం సురక్షితమేనా? కడుపులోని బిడ్డపై దీని ప్రభావం ఎలా ఉంటుంది? అనే సందేహాలు సర్వసాధారణం. ఈ నేపథ్యంలో వైద్యులు, ఆరోగ్య నిపుణులు పలు కీలక సూచనలు చేస్తున్నారు. భక్తి ముఖ్యమే అయినా, గర్భధారణ సమయంలో తల్లి, బిడ్డల ఆరోగ్యం అంతకంటే ప్రధానమని స్పష్టం చేస్తున్నారు.

ఒక్క పూట భోజనం మానడం ప్రమాదమా?

గర్భధారణ సమయంలో ఒక పూట భోజనం మానేసినంత మాత్రాన కడుపులోని బిడ్డకు పోషకాలు అందకుండా పోతాయని లేదా వెంటనే హాని జరుగుతుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మన శరీరంలో శక్తిని నిల్వ ఉంచుకునే వ్యవస్థ ఉంటుంది. కాబట్టి, స్వల్పకాలికంగా ఆహారం తీసుకోకపోతే శరీరం ఆ నిల్వలను ఉపయోగించుకుంటుంది. అయితే, సమస్య ఇక్కడితో ఆగిపోదు. పదేపదే ఆహారం తక్కువగా తీసుకోవడం, పోషకాలు లేని ఆహారంతో ఉపవాసం చేయడం, ఎక్కువ గంటల పాటు నీళ్లు కూడా తాగకుండా ఉండటం వంటివి గర్భధారణ సమయంలో ప్రమాదకరంగా మారతాయి. గర్భంతో ఉన్నప్పుడు శరీరానికి సాధారణం కంటే ఎక్కువ పోషకాలు, శక్తి అవసరమవుతాయి. సుదీర్ఘ ఉపవాసాలు ఈ అవసరాలను తీర్చడంలో ఆటంకం కలిగిస్తాయి.

పోషకాహార లోపం, డీహైడ్రేషన్ ముప్పు

నవరాత్రి ఉపవాసాల్లో చాలామంది బంగాళాదుంపలు, సగ్గుబియ్యం వంటి వాటిని ఎక్కువగా తీసుకుంటారు. వీటి ద్వారా పిండిపదార్థాలు (కార్బోహైడ్రేట్లు) లభిస్తాయి కానీ, శరీరానికి అత్యవసరమైన ప్రొటీన్లు, ఐరన్, కాల్షియం, ఫైబర్ వంటివి తగినంతగా అందవు. దీనివల్ల గర్భిణులలో పోషకాహార లోపం ఏర్పడే ప్రమాదం ఉంది. ఇది దీర్ఘకాలంలో తల్లి ఆరోగ్యంపై, కడుపులోని బిడ్డ ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది.అంతేగాక కఠిన ఉపవాసాల వల్ల రక్తంలో చక్కెర స్థాయులు (బ్లడ్ షుగర్) పడిపోయి తల తిరగడం, నీరసం, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్ని రకాల ఉపవాసాల్లో నీళ్లు కూడా తీసుకోకపోవడం వల్ల డీహైడ్రేషన్ బారిన పడే ముప్పు అధికం. ముఖ్యంగా గర్భధారణ సమయంలో వచ్చే మధుమేహం (జెస్టేషనల్ డయాబెటిస్), రక్తహీనత (అనీమియా), అధిక రక్తపోటు వంటి సమస్యలు ఉన్నవారికి ఈ ప్రమాదం మరింత ఎక్కువ. గర్భం ఏ దశలో ఉందనే దానిపై కూడా ఉపవాసం ప్రభావం ఆధారపడి ఉంటుంది.

పండ్లపై స్టిక్కర్లు ఉన్నాయా?



యాపిల్ కొనగానే స్టిక్కర్ తీసేసి, నీళ్లతో కడిగి తినేస్తున్నారా? అయితే ఒక్క నిమిషం ఆగండి! పండ్లపై ఉండే చిన్న స్టిక్కర్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని భారత 'ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ' (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సూచించింది. స్టిక్కర్ తీసేసి పండును కడగడం మాత్రమే సరిపోదని, అది అంటించిన చోట ఉండే తొక్కను తీసేయాలని లేదా ఆ చిన్న భాగాన్ని కోసేయాలని తెలిపింది. ఎందుకంటే స్టిక్కర్‌ను అంటించేందుకు వాడే జిగురు పండుపై మిగిలిపోయే అవకాశం ఉంది.

స్టిక్కర్ తీసేస్తే సరిపోదా?

చాలామంది యాపిల్, ఆరెంజ్, అవకాడో వంటి పండ్లపై ఉండే స్టిక్కర్లను తీసేసి నేరుగా తింటుంటారు. కానీ స్టిక్కర్ తొలగించినంత మాత్రాన దాని కింద ఉన్న ప్రాంతం పూర్తిగా శుభ్రమైందని భావించకూడదు. జిగురు అవశేషాలు అక్కడే ఉండొచ్చు. అందుకే ఆ ప్రాంతంలోని తొక్కను తొలగించడం లేదా చిన్న ముక్కను కోసేయడం మంచిది. ఈ జిగురు కెమికల్స్‌తో తయారవుతుంది. దాని వల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.

పండ్లపై స్టిక్కర్లు ఎందుకు పెడతారు?

సూపర్‌మార్కెట్లలో పండ్లపై కనిపించే ఇవి లేబుళ్లలా ఉపయోగపడతాయి. వాటిపై ఉండే కోడ్‌లతో పండ్ల రకం, ధర వంటి వివరాలను విక్రేతలు గుర్తిస్తారు. కొన్ని సందర్భాల్లో నాణ్యత, బ్రాండ్ వంటి ఇతర సమాచారాన్ని కూడా అందిస్తాయి. స్టిక్కర్ సులభంగా ఊడిపోయినా దాని జిగురు పూర్తిగా తొలగిపోయిందని అనుకోకూడదు.

పండ్లను కడిగితే సరిపోదా?

పండ్లు, కూరగాయలను తినే ముందు శుభ్రంగా కడగడం చాలా ముఖ్యం. కానీ స్టిక్కర్ అంటించిన చోట అదనపు జాగ్రత్త అవసరం. ముందుగా స్టిక్కర్‌ను తొలగించాలి. తర్వాత ఆ ప్రాంతంలోని తొక్కను తీసేయాలి లేదా చిన్న భాగాన్ని కోసేయాలి.

‘పవర్‌పేట’ నుంచి పడమటవీధి జానకి వచ్చింది!

సందీప్ కిషన్ హీరోగా, కృష్ణ చైతన్య రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ‘పవర్‌పేట)’. విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నేతృత్వంలోని సక్సెస్‌ఫుల్ నిర్మాణ సంస్థ 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇంటెన్స్ క్యారెక్టర్లు, డ్రామాతో కూడిన పవర్‌ఫుల్ కథాంశంతో ఈ సినిమా రూపొందుతోంది. ఇప్పటికే మేకర్స్ సందీప్ కిషన్‌ను సేనాపతి రవిగా పరిచయం చేస్తూ పవర్‌ఫుల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. తాజాగా ఈ సినిమా నుంచి కథానాయిక పాత్రను పరిచయం చేశారు.యంగ్ బ్యూటీ రితికా నాయక్ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. రితికా నాయక్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను, గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో ఆమె పాత్రను ‘పడమటవీధి జానకి’గా పరిచయం చేశారు.
సంప్రదాయబద్ధమైన, అందమైన లుక్‌లో కనిపిస్తున్న రితికా నాయక్.. పాతకాలపు ఇంట్లో చెక్క బెంచీపై హుందాగా కూర్చుని ఆకట్టుకుంటోంది.ప్రస్తుతం సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఇప్పటికే 60 శాతం షూటింగ్ పూర్తయింది. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. మధీ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, మణిశర్మ సంగీతం సమకూరుస్తున్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్. రామకృష్ణ, మోనికా ప్రొడక్షన్ డిజైన్‌ను చూసుకుంటుండగా, సచిన్ సుధాకరన్, హరిహరన్ సౌండ్ డిజైన్.



రజనీకాంత్ ‘జైలర్ 2’.. హృతిక్ రోషన్ ‘రోడీ థీమ్’ విడుదల



సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నటించిన ‘జైలర్ 2’ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డుల ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ సినిమా విజయోత్సాహంలో ఉన్న చిత్రబృందం, ప్రేక్షకులకు మరో ప్రత్యేకమైన కానుకను అందించింది. ఈ చిత్రంలో బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ పోషించిన ‘రోడీ’ పాత్ర కోసం రూపొందించిన స్పెషల్ థీమ్ మ్యూజిక్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ప్రస్తుతం ఈ థీమ్ యూట్యూబ్‌లో విశేషంగా ఆకట్టుకుంటోంది.

‘కింగ్’లో షారుక్ అదిరిపోయే లుక్




బుల్లెట్ చేతిలో ఉంది.. పెదాల మధ్య గులాబీ ఉంది.. చూపుల్లో మాత్రం కని కనిపిస్తోంది! బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ తన కొత్త సినిమా ‘కింగ్’ పోస్టర్‌తో అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ‘ఖతీల్ నహీ.. ఆశిక్ హూన్’ (హంతకుడిని కాదు.. ప్రేమికుడిని) అంటూ ఆసక్తికరమైన డైలాగ్‌ను జోడించాడు. ఈ పోస్టర్‌తో సినిమా మీద అంచనాలను మరింత పెంచాడు. ఈ సినిమా 2026 డిసెంబర్ 24న థియేటర్లలోకి రానుంది.షారుక్ మంగళవారం ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ పోస్టర్‌ను పంచుకున్నాడు. అందులో అతడు నోట్లో గులాబీ పువ్వు పెట్టుకుని, చేతిలో తుపాకీ పట్టుకుని కనిపించాడు. ఆయన చూపుల్లోని తీవ్రత పాత్రపై ఆసక్తిని పెంచుతోంది. ‘మళ్లీ గుర్తొచ్చింది.. హంతకుడిని కాదు, ప్రేమికుడిని’ అంటూ పోస్టర్‌కు క్యాప్షన్ ఇచ్చాడు.

రణ్‌బీర్ ‘రామాయణ’తో అక్షయ్ కుమార్ ‘మొహ్రా’ ఢీ

బాక్సాఫీస్ వద్ద ఒక ఆసక్తికరమైన, అరుదైన పోటీకి రంగం సిద్ధమవుతోంది. బాలీవుడ్ సూపర్‌స్టార్ రణ్‌బీర్ కపూర్ నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం ‘రామాయణ’కు పోటీగా, 90వ దశకంలో సంచలనం సృష్టించిన అక్షయ్ కుమార్ యాక్షన్ థ్రిల్లర్ ‘మొహ్రా’ రీ-రిలీజ్ కాబోతోంది. కేవలం ఒక్కరోజు తేడాతో ఈ రెండు చిత్రాలు థియేటర్లలోకి రానుండటంతో ట్రేడ్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.నితీశ్ తివారీ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ‘రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్’ నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రంలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ప్రివ్యూలతో కలుపుకొని ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా తొలిరోజు రూ.200 కోట్లకు పైగా వసూళ్లు సాధించవచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

‘అంజాన్ సాయే’ (నెట్ ఫ్లిక్స్) సిరీస్ రివ్యూ!


బెంగాలీ భాషలో హారర్ థ్రిల్లర్ గా రూపొందిన వెబ్ సిరీస్ ‘నిఖోష్ ఛాయా’. బెంగాలీ ఓటీటీ ప్లాట్ ఫామ్ పై సీజన్ 1 .. సీజన్ 2 గా ఈ సిరీస్ స్ట్రీమింగ్ కి వచ్చింది. ఒక్కో సీజన్ లో 6 ఎపిసోడ్స్ ను వదిలారు. హిందీలో ఈ సిరీస్ ను ‘అంజాన్ సాయే’ పేరుతో ‘నెట్ ఫ్లిక్స్’లో స్ట్రీమింగ్ కి తెచ్చారు. తెలుగులోను ఇప్పుడు ఈ సిరీస్ అందుబాటులోకి వచ్చింది. మొదటి సీజన్ కి పరమబ్రత చటోపాధ్యాయ్ దర్శకత్వం వహించగా, రెండవ సీజన్ కి సయంతన్ ఘోషల్ దర్శకత్వం వహించాడు.నవీన్ కార్తీక్ కి కొన్నేళ్లుగా క్షుద్ర విద్యాలపై ఒక అవగాహన ఉంటుంది. దుష్ట ప్రయోగాల బారిన పడిన వారిని ఆయన దైవబలంతో రక్షిస్తూ ఉంటాడు. క్షుద్ర విద్యల ప్రమేయం ఉన్న కేసులకు సంబంధించిన విషయాలలో పోలీసులు ఆయన సలహాలను .. సూచనలను తీసుకుంటూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే అక్కడికి సమీపంలోని అడవిలో ఒక మాంత్రికుడు క్షుద్రపూజలు చేస్తున్నాడనే వార్త గుప్పుమంటుంది. వెంటవెంటనే ముగ్గురు యువతుల ‘నరబలి’ జరగడంతో జనం భయపడిపోతారు.పోలీస్ ఆఫీసర్ అభిషేక్ తో కలిసి ‘నరబలి’ జరిగిన ప్రదేశాలను నవీన్ కార్తీక్ పరిశీలన చేస్తాడు. చంద్రగ్రహణం దగ్గర పడుతూ ఉండటంతో, క్షుద్రమాంత్రికుడు తన శక్తులను



పెంచుకోవడం కోవడం కోసం ఇలా నరబలి ఇస్తున్నాడనే విషయం నవీన్ కార్తీక్ కి అర్థమవుతుంది. దాంతో అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరిస్తాడు. అయినా కానిస్టేబుల్ బాబు కూతురు సునీత కనిపించకుండా పోతుంది. దాంతో ఆమె జాడ తెలుసుకోవడానికి పోలీస్ డిపార్టుమెంట్ తో పాటు నవీన్ కార్తీక్ రంగంలోకి దిగుతాడు. క్షుద్రమాంత్రికుడి బారి నుంచి సునీతను కాపాడాలనే పట్టుదలతో అందరూ గాలింపు జరుపుతూ ఉండగానే, పోలీస్ ఆఫీసర్ అభిషేక్ భార్య ‘రీతూ’ అదృశ్యమవుతుంది. ఆమెను కూడా మాంత్రికుడే అపహరించాడనే విషయం అర్థమవుతుంది. మాంత్రికుడు ఎవరో .. అతని శక్తి ఏమిటో .. .. అడవిలో అతని స్థావరం ఎక్కడుందో తెలుసుకోవాలని నవీన్ కార్తీక్ భావిస్తాడు. అందుకోసం ఆయన ఏం చేస్తాడు? ఆ ప్రయత్నంలో ఎలాంటి పరిణామాలను ఎదుర్కొంటాడు? మాంత్రికుడి బారి నుంచి సునీత .. ‘రీతూ’లను ఆయన కాపాడగలుగుతాడా? అనేది మిగతా కథ.కొంతమంది మాంత్రికులు క్షుద్ర విద్యలను నేర్చుకుంటారు. అలా నేర్చుకున్న విద్యల ద్వారా మరిన్ని శక్తులను పొందాలని ఆరాటపడుతూ ఉంటారు. అందుకోసం నరబలి మార్గాన్ని ఎంచుకుంటారు. మరికొంతమంది అందుకు విరుగుడు చేస్తూ, అందుకోసం దైవం సాయం కూడా తీసుకుంటూ ఉంటారు. అలాంటి ఇద్దరు మాంత్రికుల చుట్టూ తిరిగే కథ ఇది. మంచికి .. చెడుకు మధ్య జరిగే పోరాటంగా ఈ కథ నడుస్తుంది.క్షుద్ర విద్యలకు సంబంధించిన కొన్ని కథలలో, క్షుద్ర ప్రయోగాలకు సంబంధించిన సన్నివేశాలు అప్పుడప్పుడు మాత్రమే తెరపైకి వస్తుంటాయి. కానీ ఈ సిరీస్ లో 80 శాతం వరకూ క్షుద్రపూజలు .. అందుకు సంబంధించిన తతంగం కనిపిస్తాయి. వరుసగా జరుగుతున్న నరబలులు .. అందుకు కారకులైనవారిని పట్టుకోవడానికి పోలీసులు రంగంలోకి దిగడంతో ఈ కథ మొదలవుతుంది. ఆ మాంత్రికుడి క్షుద్రపూజలకు చెక్ పెట్టడానికి పోలీస్ వారు నవీన్ కార్తీక్ సాయం తీసుకోవడంతో కథ పుంజుకుంటుందిఆగడాలను నిలువరించే మాంత్రికుడికి మధ్య గల సంబంధం తాలూకు ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్ ఆసక్తికరంగానే అనిపిస్తాయి.

మహేశ్ సినిమాపై రాజమౌళి కీలక వ్యాఖ్యలు..

‘ఆర్ఆర్ఆర్’ వంటి ప్రపంచస్థాయి విజయం తర్వాత దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న ‘వారణాసి సినిమాపై అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ నేపథ్యంలో సినిమాపై వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ రాజమౌళి స్వయంగా కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ చిత్రం కేవలం టైమ్ ట్రావెల్ కథ కాదని, అంతకుమించిన ఒక గొప్ప సాహస యాత్ర అని జక్కన్న స్పష్టం చేశారు.ఇటీవల ఓ బ్రెజిలియన్ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజమౌళి మాట్లాడుతూ.. “మా సినిమా స్కేల్‌ను కేవలం మాటల్లో వర్ణించడం కష్టం. అందుకే గతేడాది ఒక గ్లింప్స్ విడుదల చేశాం. కథను చెప్పకుండా, ప్రేక్షకులు ఎలాంటి ప్రపంచాలను, అనుభూతులను చూడబోతున్నారో తెలియజేయడమే ఆ వీడియో ఉద్దేశం” అని తెలిపారు.సినిమా కథా నేపథ్యం గురించి ఆయన మరింత లోతుగా వివరించారు. “దీనిని కేవలం టైమ్ ట్రావెల్ కథగా చూడవద్దు. ఈ





సినిమా వేర్వేరు ప్రపంచాల మీదుగా ముందుకు సాగే ఒక అడ్వెంచర్. అంటార్కిటికా నుంచి ఆఫ్రికాకు, అక్కడి నుంచి వారణాసి నగరానికి ప్రయాణిస్తుంది. అంతేకాదు, ఇది వేర్వేరు యుగాల్లోకి కూడా ప్రయాణిస్తుంది. పురాణ యుగంలోకి కూడా వెళ్తాం. అక్కడ మీరు భారీ రూపంలో ఉండే జీవులను, దేవుళ్లను, అలాంటి ఎన్నో అంశాలను చూస్తారు” అని రాజమౌళి వివరించారు.అయితే ఇంతటి భారీ హంగుల వెనుక ఉన్న అసలు కథ తండ్రీకొడుకుల మధ్య ఉండే భావోద్వేగమేనని ఆయన నొక్కి చెప్పారు. “ఈ మొత్తం సాహస యాత్రకు తండ్రీకొడుకుల మధ్య ఉండే బలమైన ప్రేమ, వారి మధ్య ఉన్న బంధమే చోదక శక్తి. ఆ భావోద్వేగాలే ఈ మొత్తం కథను ముందుకు నడిపిస్తాయి” అని జక్కన్న స్పష్టం చేశారు.ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలో మహేశ్ బాబు ‘రుద్ర’ అనే పాత్రలో కనిపించనుండగా, నాయిక ‘మందాకిని’ పాత్రలో ప్రియాంక చోప్రా జోనాస్, ప్రతినాయకుడు ‘కుంభ’గా మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. తాజాగా రాజమౌళి వ్యాఖ్యలతో ఈ సినిమాపై ఉన్న అంచనాలు రెట్టింపు అయ్యాయి.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.